APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | మంగళవారం | 30 జూన్ 2026 | సంపుటి : 17 | సంచిక : 289 | పేజీలు : 12 | వెల : 5/-



## మోడీ నేతృత్వంలో విశ్వగురుగా భారత్

2లో..



## ఘనంగా సీషెల్స్ స్వాతంత్ర్య దినోత్సవం

**ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ**

**విక్టోరియా, నీలగిరివార్త డెస్క్:**
భారత్-సీషెల్స్ మధ్య ఉన్న చిరకాల స్నేహబంధానికి అద్దం పట్టేలా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుగుతోంది. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా సీషెల్స్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ జాతీయ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం భారత ఆర్మీ, నౌకాదళ దళాలు కవాతు నిర్వహించగా.. వారికి గౌరవ సూచకంగా ప్రధాని మోదీ లేచి నిలబడటం కార్యక్రమానికి విశేషంగా నిలిచింది. రాజధాని విక్టోరియాలో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ పరేడ్‌లో

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ రైతులను మోసగిస్తున్న కాంగ్రెస్

- రుణమాఫీ, రైతు భరోసాలో అన్నీ అబద్ధాలే
- రైతులకు ఏరువాక శుభాకాంక్షలు తెలిపిన వేముల



**నిజామాబాద్, నీలగిరివార్త :**
అన్నదాతలకు మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలిపారు. రైతులు ఆనందంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. వారి కష్టఫలితమే మనం ముద్ద మింగుతున్నామని అన్నారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులను పూర్తిగా విస్మరించిందన్నారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయానికే రైతుబంధు నిధులు జమవుతుండేవని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లప్పుడు రైతుబంధు వేస్తున్నదని, అదికూడా అసంపూర్తిగా వేస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు ఎకరానికి రూ. 15వేలు ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు రూ. 30 వేల కోట్ల రైతు బంధు నిధులను ప్రభుత్వం ఎగ్గొట్టిందని మండిపడ్డారు. మళ్లీ ఇప్పుడు కొత్తగా వర్షాకాలం రైతుభరోసా వేస్తామని చెబుతున్నారని దానికన్నా మొదలే ఇప్పటి వరకు ఎగొట్టిన

మిగతా 2వ పేజీలో..



## రైతు సభ వాయిదా

- రైతు భరోసా పంపిణీ తరువాత పెట్టే యోచన
- వరుణుడు కూడా కరుణించడం ఆనందదాయకం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**ఖమ్మం, నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కూడా కరుణించడానిఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భారీ వర్షాల కారణంగా ఈ నెల 30న తలపెట్టిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సభా ప్రాంగణం అంతా బురదమయంగా మారిందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కారణం వల్ల రైతులకి ప్రజలకి కాంగ్రెస్ కార్యకర్తలకి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాకూడదన్న ఉద్దేశంతోనే సభ నిర్వహణలో మార్పులు చేసినట్లు ఆయన చెప్పుకుచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో తలపెట్టిన రైతు ఆశీర్వాద సభ ప్రాంతాన్ని సోమవారం మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి పరిశీలన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ లక్షలాది మంది రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి,

మిగతా 2వ పేజీలో..

## అయోధ్య రామాలయ నిధుల దుర్వినియోగం

- అత్యవసర విచారణకు సుప్రీం తిరస్కరణ
- అంత తొందరెందుకని ధర్మాసనం ప్రశ్న



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
అయోధ్య రామాలయంలో విరాళాల దుర్వినియోగం వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరింది. ఈ ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని పిటిషనర్ కోరారు. కోర్టు పర్యవేక్షణలో, నిర్ణీత కాలవ్యవధిలో దర్యాప్తు జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు. అయితే

మిగతా 2వ పేజీలో..

## హరీష్‌రావుకు మెంటల్ బ్యాలెన్స్ తప్పింది

- ప్రజలు ఐదేళ్ల పాలన కోసం తీర్పునిచ్చారు!
- అసెంబ్లీ ఎందుకు రద్దు చేయాలి?
- ప్రతి ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు శిక్ష వేస్తూనే ఉన్నారు
- బిజేపిది ఆశకాదు.. అత్యాశ
- రైతు భరోసా నిధులు వారం రోజుల్లో జమచేస్తాం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, నీలగిరివార్త :**
బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఆయనకు మెంటల్ బ్యాలెన్స్ తప్పిందనే అనుమానం కలుగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేయాలన్న హరీష్ రావు వ్యాఖ్యలపై స్పందించారు. తెలంగాణ ప్రజానీకం మాకు ఐదేళ్లకు అధికారమిచ్చారు. రెండున్నరేళ్లకే ఎందుకు అసెంబ్లీని రద్దు చేస్తాం. ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. గడచిన రెండున్నర సంవత్సరాలలో జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ ప్రజల తీర్పు ఏవిధంగా ఉందో

మిగతా 2వ పేజీలో..




## రేవంత్ గెలిచింది డూప్లికేట్ ఓట్లతో!

- కొడంగల్‌లో 33వేల డూప్లికేట్ ఓట్లు
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు



దేశంలో ఇప్పటి వరకు ఎనిమిది సార్లు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ జరిగిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. బోధన్ నియోజకవర్గంలో ఏడాదిలో 7 వేల ఓట్లు తీసేశారని.. ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

2లో..



## 4న ఖమేనీ అంత్యక్రియలు

హాజరు కానున్న కేంద్రమంత్రి

2లో..



## సర్ ప్రక్రియ సజావుగా సాగాలి

- బిఎల్‌వోలు నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి
- కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశం

2లో..



## మూడేళ్ల బాలికపై అత్యాచారం

- నిందితుడికి మరణ శిక్ష ఖరారు
- పుణెలోని ఫాస్ట్‌ట్రాక్ కోర్టు తీర్పు

2లో..



## భర్తను చంపిన భార్య

- వివాహేతర బంధానికి అడ్డు తొలగింపు
- అర్ధరాత్రి వేళ హత్య చేసిన అర్ధాంగి

2లో..

## స్థానిక పోరుకు సిద్ధం కండి

- వచ్చే అసెంబ్లీ సమరానికి ఇప్పటి నుంచే కసరత్తు
- పార్టీ శ్రేణులకు కిషన్ రెడ్డి పిలుపు



**హైదరాబాద్, నీలగిరివార్త :**
మనమందరం ఇప్పటి నుంచే ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న మూడు కార్పొరేషన్ ఎన్నికలతో పాటు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ రోజు నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు. రానున్న ట్రై-కార్పొరేషన్ ఎన్నికల్లో మూడింటికి మూడు స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా నాయకులు,

మిగతా 2వ పేజీలో..

## కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాల్లో అభివృద్ధి

- వీబీ జీ రామ్ జీ పథకంపై అభ్యంతరాలున్నాయ్
- పాత విధానంలోనే 75 శాతం కాంపోనెంట్ కొనసాగించాలి
- 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు
- గ్రామీణాభివృద్ధిశాఖ సమావేశంలో సీతక్క స్పష్టీకరణ




**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి పథకాలకు సంబంధించి తీసుకువస్తున్న సరికొత్త నిధుల విధానాలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వీబీ జీ రామ్ జీ పథకంపై అభ్యంతరాలను కేంద్రానికి మంత్రి సీతక్క తెలియజేశారు. సోమవారం ఢిల్లీలో జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సుకు సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణాభివృద్ధి పథకాల అమలును జాతీయ సదస్సులో కేంద్రానికి వివరించారు. జులై 2న వీబీ జీ రామ్ జీపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా లేక ఆ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం ప్రవేశపెట్టాలా అనే దానిపై ఆలోచన చేస్తామన్నారు. వీబీ జీ రామ్ జీ పథకం

మిగతా 2వ పేజీలో..

## దేశం గర్వించే రాజధానిగా అమరావతి

- హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలి
- రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి
- ప్రారంభానికి ప్రధానికి ఆహ్వానం
- నిర్మాణ సంస్థలతో సిఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, నీలగిరివార్త :**
యావత్ దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతిని నిర్మిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నగర నిర్మాణంలో కాంట్రాక్టు సంస్థలు కూడా భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అమరావతిలో నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో కాంట్రాక్టు సంస్థలతో సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత గడువుకంటే ముందే నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం రూ. 50,999 కోట్ల విలువైన పనులు కాంట్రాక్టు సంస్థలకు అప్పగించామని అధికారులు వివరించారు. హౌసింగ్, ట్రంక్ ఇన్ ఫ్రా, ఎల్పీఎస్ ఇన్ ఫ్రా, సహా అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల లాంటి ఐకానిక్ భవనాల నిర్మాణ ప్రాజెక్టులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పనులు వేగంగా చేసేందుకు

మిగతా 2వ పేజీలో..



## ఫ్రాన్స్‌తో కలిసి!

- పర్యాటక, సాంస్కృతిక బంధం బలోపేతం దిశగా అడుగులు
- ఫ్రెంచ్ పర్యాటకులకు చేరువగా తెలంగాణ పర్యాటక రంగం
- సాంస్కృతిక మార్పిడి ద్వారానే పెట్టుబడులకు ఊతం
- మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్
- పర్యాటక, వారసత్వ రంగాల్లో సంయుక్త కార్యాచరణకు ప్రతిపాదన

2లో..

## ఆర్థిక భవిష్యత్‌పై తెలంగాణ గురి

- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు సంబంధించి ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ప్రకటించారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్‌కు, భారత స్వాతంత్ర్య శతవార్షికోత్సవం జరిగే 2047 నాటికి 3 ట్రిలియన్‌కు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఒక జాతీయ ఆంగ్ల పత్రిక వీడియో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తెలంగాణ ప్రస్తుతం దేశ జీడీపీలో దాదాపు 5శాతం వాటాను అందిస్తోందని, 2047 నాటికి ఈ వాటాను 10?కి రెట్టింపు చేయాలని భావిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ లక్ష్య సాధనకు పాలన, పరిశ్రమలు, అట్టడుగు స్థాయి ఆర్థిక కార్యకలాపాలలో నూతన సాంకేతికతలను ప్రవేశపెట్టడం కీలకమని ఆయన పేర్కొన్నారు. ఇందులో రాష్ట్రంలోని 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలు కూడా భాగమని, వీరికి ఈ ఏడాదే రూ. 21,000 కోట్ల రుణాలు అందించామని, ఎన్‌పీఏలు దాదాపు సున్నా స్థాయిలో

మిగతా 2వ పేజీలో..

# కొడంగల్‌లో 33వేల డూప్లికేట్ ఓట్లు

**రేవంత్ గెలిచింది ఆ ఓట్లతోనే.. టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు**



**హైదరాబాద్, నీలగిరివార్త :** దేశంలో ఇప్పటి వరకు ఎనిమిది సార్లు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ జరిగిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. బోధన్ నియోజకవర్గంలో ఏడాదిలో 7 వేల ఓట్లు తీసేశారని.. ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడారు. సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని.. వీటిని తొలగించేందుకు ఏడేళ్లు పట్టిందని ప్రస్తావించారు. సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలో కేవలం 800 ఓట్లు మాత్రమే తొలగించారని కవిత అన్నారు. కొండగల్‌లో తాము వెరిఫై చేస్తే 33వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో డూప్లికేట్ ఓట్లు చాలా ఉన్నాయని తెలిపారు. మొన్నటి ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి 32వేల మెజారిటీతో గెలిచారని అన్నారు.

# 4న ఖమేనీ అంత్యక్రియలు

**హాజరు కానున్న కేంద్రమంత్రి**



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు భారత్ తరఫున విదేశాంగ శాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటా హాజరుకానున్నట్టు సమాచారం. మంత్రి పబిత్రతో పాటు బిహార్ గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ కూడా వెళ్లనున్నట్టు తెలుస్తోంది. అయతొల్లా ఖమేనీ అంత్యక్రియలకు రావాలని ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఇటీవల ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో భారత్ తరఫున కేంద్ర మంత్రి, బిహార్ గవర్నర్ ఇరాన్‌కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. అయతొల్లా జన్మస్థలమైన మష్హద్ నగరంలోనే జులై 4న ఆయన అంత్యక్రియలను నిర్వహించనున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ఫిబ్రవరి 28న దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. తొలి రోజు జరిగిన దాడిలోనే ఖమేనీ కన్నుమూశారు. దాదాపు 36 ఏళ్ల పాటు ఆయన ఇరాన్‌ను ముందుండి నడిపించారు. ఖమేనీ స్మృత్యర్థం కోమ్ నగరంలో కూడా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖమేనీ అంత్యక్రియలపై తొలి నుంచీ కొంత సందిగ్ధత నెలకొంది. జూన్‌లో అంత్యక్రియలు పూర్తవుతాయని మొదట్లో వార్తలు వెలువడ్డాయి. అయితే, జులైలో ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రభుత్వ మీడియా ఇటీవల ధ్రువీకరించింది.

# మూడేళ్ల బాలికపై అత్యాచారం

**నిందితుడికి మరణ శిక్ష ఖరారు**

**ముంబై, నీలగిరివార్త డెస్క్ :** మూడేళ్ల బాలికపై హత్యాచారానికి పాల్పడ్డ 65 ఏళ్ల వ్యక్తికి పుణెలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టు మరణ శిక్ష విధించింది. ఈ కేసు అత్యంత అరుదైనదని అడిషనల్ జడ్జి ఎస్ఆర్ సాలంఖే అభిప్రాయపడ్డారు. అత్యంత పాశవిక చర్యకు పాల్పడ్డ నిందితుడు భీమ్‌రావ్ కాంబ్లేకు మరణ శిక్ష విధించక తప్పదని అన్నారు. గతంలోనూ పలు నేరాలు చేసిన చరిత్ర భీమ్‌రావ్‌ది అని పేర్కొన్నారు. ఈ కేసులో కోర్టు భీమ్‌రావ్‌ను జూన్ 25న దోషిగా తేల్చింది. తాజాగా శిక్ష ఖరారు చేసింది. మే 1న జిల్లాలోని భోర్ తెహసిల్‌లోని నస్రాపూర్ గ్రామంలో నిందితుడు దారుణానికి ఒడిగట్టాడు. చిన్నారికి మాయమాటలు చెప్పి పసువుల షెడ్డులోకి తీసుకెళ్లి దారుణానికి పాల్పడ్డాడు. చిన్నారి మృతదేహాన్ని షెడ్డులో గుర్తించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసిన అనంతరం పోలీసులు నిందితుడిని అదుపులో తీసుకున్నారు. గతంలోనూ నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**హైదరాబాద్, నీలగిరివార్త :** గత రెండ్రోజులు పెరుగుదల నమోదు చేసిన బంగారం ధరలు మళ్లీ కాస్తంత తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,43,940గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,31,940గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో ఒక కిలో వెండి ధర రూ.2,44,900గా ఉంది.

# వివాహేతర సంబంధానికి భర్త అడ్డు

**అర్ధరాత్రి వేళ భర్తను హత్య చేసిన భార్య**

**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :** భార్య అక్రమ సంబంధం ఓ వ్యక్తి ప్రాణాలను బలితీసుకుంది. తన అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని భావించిన భార్య భర్తను కిరాతకంగా హతమార్చింది. భర్తను కత్తితో చంపిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.. దేవరకద్ర మండలం బస్వాయి పల్లి గ్రామానికి చెందిన నాగేష్ (38)కు 15 ఏళ్ల క్రితం మల్కాపూర్ గ్రామానికి చెందిన కవితతో వివాహం జరిగింది. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆదివారం రాత్రి భర్త నిద్రిస్తుండగా ఇంట్లో ఉన్న కత్తితో ఒక్కసారిగా భార్య దాడికి పాల్పడింది. దీంతో ఇంట్లో నిద్రిస్తున్న చిన్న కుమారుడు రాము బయటకు వచ్చి కేకలు వేశాడు. చుట్టుపక్కల వారు వచ్చి.. రక్తపు మడుగులో ఉన్న నాగేష్‌ను ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా ఆసుపత్రి నుంచి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య కవితను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ హత్య వెనుక భార్య అక్రమ సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

# ఆర్థిక భవిష్యత్‌పై తెలంగాణ గురి

మొదటిపేజీ తరువాయి..

ఉన్నాయని తెలిపారు. పెట్టుబడిదారుల విశ్వాసానికి రెండు ప్రధాన అంశాలు కారణమని శ్రీధర్ బాబు అన్నారు. రాజకీయ పార్టీలు మారినా కొనసాగుతున్న విధాన స్థిరత్వం, సులభతర వాణిజ్య నిర్వాహణ పెట్టుబడిదారులకు భరోసానిస్తున్నాయని చెప్పారు. ÷ూఎఖం÷ూ సింగిల్ విండో వ్యవస్థ ద్వారా అనుమతులు 21 రోజుల్లోనే మంజూరవుతున్నాయని, ఇప్పుడు సాంకేతికత సహాయంతో మరింత పారదర్శకత, పెండింగ్ అనుమతుల రియల్-టైమ్ ట్రాకింగ్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. 1950-70వ దశకాలలో స్థాపించిన సంస్థల ఆధారంగా అభివృద్ధి చెందిన తెలంగాణ రక్షణ, ఏరోస్పేస్ రంగం ఇప్పుడు ఐటీ, ఫార్మా ఎగుమతులను మించిపోయిందని మంత్రి ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్, రాబోయే రీజినల్ రింగ్ రోడ్, వరంగల్, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాలు జిల్లా కేంద్రాలకు హైదరాబాద్ స్థాయి కనెక్టివిటీని విస్తరించనున్నట్లు తెలిపారు.

# మోడీ నేతృత్వంలో విశ్వగురుగా భారత్

**బిజెపి బూత్ అధ్యక్షుల భేటీలో నితిన్ నబీన్**



**హనుమకొండ, నీలగిరివార్త :** ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ విశ్వగురుగా ఎదుగుతోందని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. పన్నెండేళ్ల మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందారని చెప్పారు. హనుమకొండలో భాజపా బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కల సాకారం కావడంలో భాజపా సహకారం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సుష్మాస్వరాజ్ ఎంతో కృషి చేశారని చెప్పారు. 'ప్రభుత్వ పథకాల్లో అవినీతి జరగకుండా ప్రధాని మోదీ చర్యలు తీసుకున్నారు. జన్‌ధన్ ఖాతాలు ఇచ్చి ప్రభుత్వ సొమ్మును నేరుగా పేదల ఖాతాల్లో జమ చేస్తున్నారు. దేశంలోని 80 కోట్ల పేద కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ వర్తింపజేశారు. దేశ ప్రజలందరికీ ఉచితంగా కొవిడ్ టీకా ఇచ్చిన ఘటన మోదీకి దక్కింది. సెమీ కండక్టర్ పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. ఏఐ టెక్నాలజీలో భారత్‌ను అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని కృషి చేస్తున్నారు. వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించాలి. వరంగల్ ఖిల్లాపై కాషాయ జెండా ఎగరాలి. విభజన రాజకీయాలు చేస్తున్నవారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. వరంగల్ బిడ్డ పీవీ నర్సింహారావుకు దిల్లీలో అవమానం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు సరైన గౌరవం కూడా ఇవ్వలేదు. పీవీ స్మారక నిర్మాణానికి సోనియాగాంధీ అంగీకరించలేదు' అని నితిన్ విమర్శించారు.

# సర్ ప్రక్రియ సజావుగా సాగాలి

**కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశం**




**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సర్ ప్రక్రియపై సోమవారం బిఆర్ కె భవన్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియ ప్రారంభమైన కేవలం నాలుగు రోజులలోనే దాదాపు 1.73 కోట్ల ఎన్యుమరేషన్ ఫారాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడంపై బూత్ స్థాయి అధికారులు, ఎన్నికల అధికారుల పనితీరు పట్ల సిఇఒ అభినందించారు. నిర్ణీత గడువులోగా 100శాతం ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసేందుకు సంబంధిత జిల్లా స్థాయి అధికారులు బిఎల్ఓలను ప్రోత్సహించాలని సూచించారు. బిఎల్‌వోలు తమ విధులను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ-2026 కార్యక్రమంలో రాజకీయ పార్టీలు, బూత్ స్థాయి ఏజెంట్లు చురుకుగా పాల్గొని తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఎఇఆర్‌ఓలు, ఇఆర్‌ఓలు విస్తృతంగా క్షేత్ర స్థాయిలో పర్యటనలు నిర్వహించి, అవసరమైన సూచనలు అందించి ప్రజలతో అనుసంధానం పెంచాలని, ఓటరు హెల్ప్‌లైన్ 1950, హెల్ప్‌డెస్క్ నంబర్లపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.

# ఫ్రాన్స్‌తో కలిసి!

- పర్యాటక, సాంస్కృతిక బంధం బలోపేతం దిశగా అడుగులు
- మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ, డిప్యూటీ కాన్సుల్ పాస్కల్ లోరియో సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ-ఫ్రాన్స్ మధ్య పర్యాటకం, సంస్కృతి, వారసత్వ పరిరక్షణ, పెట్టుబడులు, ప్రజల మధ్య పరస్పర సంబంధాల బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలంగాణకు గొప్ప చారిత్రక, సాంస్కృతిక వారసత్వం ఉందని, హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా ఎదుగుతూనే తన సాంస్కృతిక వైభవాన్ని పరిరక్షించుకుంటోందని అన్నారు. తెలంగాణ పర్యాటక విశేషాలను ఫ్రాన్స్‌లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం, ఫ్రెంచ్ ఎంబసీ, పర్యాటక సంస్థలు భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. ఇరు ప్రాంతాల మధ్య సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, పరస్పర పర్యటనలను మరింత విస్తరించాలని సూచించారు. తెలంగాణ-ఫ్రాన్స్ మధ్య ఉన్న సాంస్కృతిక సారూప్యతలు, వారసత్వ పరిరక్షణ, పర్యాటకాభివృద్ధి అవకాశాలను గుర్తించేందుకు సంయుక్త బృందాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి ప్రతిపాదించారు. దీనివల్ల ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక సహకారానికి బాటలు పడతాయని తెలిపారు.

# రైతు సభ వాయిదా

మొదటిపేజీ తరువాయి..

కేబినెట్ మంత్రులందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించాలని భావించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో సభ నిర్వహించడం అందరికీ ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. తొలి రోజు ప్రారంభ సభగా అనుకున్న ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తి అయిన తర్వాత మరింత ఉత్సాహంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన తరువాత వాతావరణ శాఖ నివేదికలను అనుసరించి ముఖ్య మంత్రి, కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

# తెలంగాణ రైతులను మోసగిస్తున్న కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. యూరియా, పొటాష్ వంటి ఎరువులకొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కేసీఆర్ ఉన్నప్పుడు ఎరువుల కొరత లేకుండా గోదాముల్లో నిల్వ ఉంచే వారని గుర్తుచేశారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అబద్దాలు చెబుతున్నదని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణ మాఫీ ఏకకాలంలో చేస్తామని నమ్మబలికి, ఇప్పటివరకు సగం మందికి కూడా మాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి, 30 నెలలుగా ఇవ్వకుండా ఎగ్గొట్టి, ఒక్కో మహిళకు రూ.75 వేల చొప్పున ప్రభుత్వం బాకీ పడిందని వేముల పేర్కొన్నారు. పెండ్లిలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వకుండా దాదాపు 3 లక్షల మంది ఆడబిడ్డలను మోసం చేశారని మండిపడ్డారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మోసపు మాటలు చెప్పడం ఆపి, ముందు ప్రతి మహిళకు ఇప్పటివరకు బాకీ పడిన రూ.75 వేలు, 3 లక్షల మంది ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడికి వెళ్లినా ప్రజలు నిలదీస్తున్నారని తెలిపారు. 14 ఏండ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి, ప్రాణాలను సైతం పణంగా పెట్టి తెలంగాణ సాధించి పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటూ, రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా ధ్వంసం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

# హరీష్‌రావుకు మెంటల్ బ్యాలెన్స్ తప్పింది

మొదటిపేజీ తరువాయి..

హరీష్‌రావుకు తెలుసు. ఇప్పుడు కొత్తగా వచ్చే తీర్పు ఏముంది? రెండుకాళ్లు లేనివాడు చూసుకుందాం రా.. అని సవాలు విసిరినట్లే బిఆర్ఎస్ నాయకుల సవాళ్లు ఉంటున్నాయన్నారు. ఈ ప్రభుత్వం చేసే మంచిపనులను జీర్ణించుకోలేక భవిష్యత్తులో అధికారం దక్కదనే ఆవేశం, ఆక్రోశంతో కేటీఆర్ ఉక్రోషాన్ని వెళ్లగక్కుతున్నారు. నా నియోజకవర్గం పాలేరులో కేటీఆర్ విమర్శలు ఇదే కోవలోకి వస్తాయి. బిఆర్ఎస్ నాయకులు చేసే చిల్లర విమర్శలకు ప్రతిసారీ స్పందించను. ఎప్పుడో ఒకసారి కచ్చితంగా కర్ర కాల్చి వాత పెడతా. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తేనే బాంబులు పేలినట్టుకాదు. ప్రజలు ఛీ కొట్టినా బాంబులు పడ్డట్టే. ఏ వ్యక్తిమీదా వ్యక్తిగత కక్షపూరితమైన చర్యలు తీసుకోవాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. తప్పుచేసిన వాళ్ళను జైలులో వేస్తేనే శిక్షించినట్లు కాదు. ప్రతి ఎన్నికల్లో వాళ్లను ఓడించి ప్రజలు శిక్షిస్తూనే ఉన్నారు. తమిళనాడు లాంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో తీసుకురాం. అధికారంలోకి వస్తామని బిజేపీ అత్యాశకు పోతోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కనీసం డిపాజిట్ రాని పార్టీ అధికారం గురించి ఆశ పడుతోంది. బిజేపీ, బిఆర్ఎస్ ఒకే తాను ముక్కలు. కాళేశ్వరం అవినీతి, ధర్మల్ పవర్ ప్లాంట్ అక్రమాలపై సిబిఐ విచారణ చేయాలని అడిగితే బిజేపీ ఇప్పటివరకు స్పందించలేదు. రైతు భరోసా నిధులను అనుకున్నదాని కంటే రెండు మూడు రోజుల ముందే వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో జమచేస్తామన్నారు.

# ఘనంగా సీషెల్స్ స్వాతంత్ర్య దినోత్సవం

మొదటిపేజీ తరువాయి..

భారత ఆర్మీకి చెందిన అస్సాం రెజిమెంట్ సైనికులు, భారత నౌకాదళానికి చెందిన సిబ్బంది కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అస్సాం రెజిమెంట్ జవాన్లు తమ ప్రసిద్ధ రెజిమెంటల్ గీతం 'బద్లు రామ్ కా బదన్' ఆలపిస్తూ మార్చ్ చేయడం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కష్, స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్ ఇక్షాక్ సర్వే నౌకలూ పాల్గొన్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతున్న సంకేతాలు స్పష్టం అయ్యాయి. ఈ సందర్భంగా భారత నౌకాదళం స్పందించింది. సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవాల్లో ఐఎన్ఎస్ తార్కష్, ఐఎన్ఎస్ ఇక్షాక్ నౌకలు, భారత నౌకాదళ బ్యాండ్, మార్చింగ్ కంటింజెంట్ పాల్గొన్నాయని తెలిపింది. ఇది భారత్-సీషెల్స్ సముద్ర సహకారానికి ప్రతీకని పేర్కొంది. మరోవైపు, ఈ వేడుకల అనంతరం ప్రధాని మోదీ కూడా ఎక్స్‌లో స్పందించారు.

# అయోధ్య రామాలయ నిధుల దుర్వినియోగం

మొదటిపేజీ తరువాయి..

ఈ పిటిషన్‌అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరించింది. అయోధ్య రామమందిర విరాళాల నిధుల దుర్వినియోగం జరిగిందంటూ దాఖలైన పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ వ్యవహారంపై సీబీఐతో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కేసులో వెంటనే విచారణ చేపట్టాల్సిన అత్యవసర పరిస్థితులు లేవని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ, రామమందిర విరాళాల నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయని, ఈవ్యవహారంపై సీబీఐతో స్వతంత్ర విచారణ జరిపించాలని కోర్టును కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోందని, అందుకే స్వతంత్ర దర్యాప్తు అవసరమని ఆయన వాదించారు. ఇక, కేసు ఆలస్యమైతే ఎలక్ట్రానిక్ ఆధారాలు చెరిపివేసే అవకాశం ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కోర్టు, మెన్షన్ స్లిప్ సర్క్యులేట్ చేయాలని సూచించింది. అయితే ఈ కేసులో వెంటనే విచారణ చేపట్టాల్సిన అత్యవసర పరిస్థితులు లేవని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తిరిగి ప్రారంభమైన వెంటనే ఈ కేసును లిస్ట్ చేసి విచారణ చేపడతామని జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. ప్రస్తుతం ఈ అంశంపై అత్యవసర విచారణ అవసరం లేదని స్పష్టం చేసింది. ఈలోపే మిన్ను విరిగి మీద పడదు.. అంత తొందరెందుక'ని పిటిషనర్‌ను ప్రశ్నించింది. మరోవైపు, ఈ కేసులో నిందితుల పక్షాన ఎవరూ వాదించొద్దని బార్ అసోసియేషన్ నిర్ణయించింది. 'ఈ కేసులో నిందితుల తరఫున ఎవరూ వాదించరు. ఒకవేళ ఎవరైనా అలా చేస్తే.. క్రమశిక్షణా చర్యలు ఎదుర్కోవలసి వస్తుంది. వారికి రూ.5లక్షలు జరిమానా విధిస్తాం' అని అసోసియేషన్ అధ్యక్షుడు కలికా ప్రసాద్ మిశ్రా మీడియాకు వెల్లడించారు. 2005లో కూడా అక్కడి న్యాయవాదులు ఇలాంటి నిర్ణయమే తీసుకున్నారు. ఆ ఏడాది రామ మందిరంపై దాడికి పాల్పడిన నిందితులను ఫైజాబాద్ కోర్టు ముందు హాజరుపర్చగా.. వారి పక్షాన వాదించేందుకు ఎవరూ ముందుకురాలేదు.

# స్థానిక పోరుకు సిద్ధం కండి

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్తలు ఇప్పటి నుంచే ప్రజల్లో తిరగాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి బాధ్యతగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్ నగరం ప్రస్తుతం మజ్లిస్ పార్టీ కబంధ హస్తాల్లో చిక్కుకుందని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో ఏ అధికారులు ఉండాలో, ఎవరు ఎక్కడ పని చేయాలో సెక్రటేరియట్ నుండి కాకుండా దారుసలాం నుండి వచ్చే ఆదేశాలే నిర్ణయిస్తున్నాయని మండిపడ్డారు. ఈ దారుణమైన పరిస్థితి మారాలంటే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు గతంలో బీఆర్ఎస్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారని, కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా ప్రజలను మోసం చేసి మజ్లిస్ పార్టీకే కొమ్ముకాశాయని ధ్వజమెత్తారు.

# కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాల్లో అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం పెడితే కేంద్రం నిధులు ఇవ్వదని..100శాతం ఆర్థిక భారం రాష్ట్రంపై పడుతోందని వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం సమర్పించారు. 'వికసిత్ గ్రామాలు-2047' అనే గొప్ప ఆశయం నెరవేరాలన్నా, గ్రామీణ ప్రాంతాలు స్వయంసమృద్ధి సాధించాలన్నా రాష్ట్రాలపై కేంద్రం అదనపు ఆర్థిక భారం మోపకూడదని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన విబిజి రామ్ పథకంలో ప్రవేశపెడుతున్న కొత్త 60:40 నిధుల విధానంపై తెలంగాణ ప్రభుత్వం తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ నూతన ఆర్థిక సమీకరణ వల్ల రాష్ట్రాలపై ఊహించని రీతిలో భారీ ఆర్థిక భారం పడుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ నిబంధనలపై జూలై 2న జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒక తుది నిర్ణయం తీసుకోనుందని వెల్లడించారు.

# దేశం గర్వించే రాజధానిగా అమరావతి

మొదటిపేజీ తరువాయి..

అవసరమైన మానవ వనరులు, యంత్రాలు ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5140కి పైగా భారీ యంత్రాలు నిర్మాణ పనుల్లో నిమగ్నమైనట్టు మంత్రి నారాయణ సీఎంకు వివరించారు. నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకమూ లేకుండా కొండవీటి వాగు, పాలవాగు ప్రవాహాలు సజావుగా సాగేందుకు వీలుగా వాటిని వెడల్పు చేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. భవిష్యత్ నగరంగా నిర్మిస్తు?న్న అమరావతి నిర్మాణంలో పని చేశామన్న బ్రాండ్ ను కాంట్రాక్టర్లు సంపాదించేలా పనులు చేపట్టాలని సూచించారు. కొందరు వ్యక్తులు కావాలని లిటిగెంట్లుగా మారి రాజధాని పనుల్ని అడ్డుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని.. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాలని సీఎం స్పష్టం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# తెలంగాణ ఉద్యమకారుల 'భూ పోరాటం'



## జూలై 2న 'చలో ఉప్పల్ భగాయత్'కు భారీగా తరలిరండి: నేనావత్ శివ నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం చేపట్టిన 'భూ పోరాటం'లో భాగంగా, జూలై 2న 'చలో ఉప్పల్ భగాయత్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట కవితమ్మ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా, సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నేనావత్ శివ నాయక్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. ఉద్యమకారుల త్యాగాలను విస్మరించిన తీరు దురదృష్టకరమని పేర్కొంటూ, ప్రభుత్వం తక్షణమే స్పందించి కింది డిమాండ్లను అమలు చేయాలని స్పష్టం చేశారు:భూమి కేటాయింపు: అర్హులైన ప్రతి ఉద్యమకారునికి 250 గజాల నివాస స్థలాన్ని కేటాయించాలి. పెన్షన్ పెంపు: ఉద్యమకారులకు గౌరవప్రదంగా నెలకు 28 వేల రూపాయల పెన్షన్ అందించాలి. గుర్తింపు కార్డులు: ఉద్యమకారులందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీ చేయాలి. సంక్షేమ పథకాలు: వీటితో పాటు, ఉద్యమకారులకు వర్తించే ఇతర సంక్షేమ పథకాలను ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలి. ఈ సందర్భంగా నేనావత్ శివ నాయక్ మాట్లాడుతూ... ఉద్యమకారుల హక్కుల సాధన కోసం చేపట్టిన ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జూలై 2న జరగనున్న 'చలో ఉప్పల్ భగాయత్' కార్యక్రమానికి ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలివచ్చి, మన ఐక్యతను చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బండారి మహేందర్ ముదిరాజ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ బండారి మహేందర్ ముదిరాజ్, నాగార్జునసాగర్ ఇంచార్జిబలు నాయక్ , జాగృతి దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి లకుమారపు మల్లయ్య, వీరేష్,రమేష్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ చేనేత సహకార సంఘం ఎన్నికలకు నగారా.. షెడ్యూల్ విడుదల

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ తాలూకా చేనేత కార్మికుల సహకార సంఘం పాలకవర్గ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఎన్నికల అధికారి నామభాస్కర్ సోమవారం సంఘ సభ్యులతో ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఎన్నికల కీలక సమాచారం:మొత్తం ఓటర్లు: 431 మంది. ఎన్నుకోవాల్సిన సభ్యులు: 9 మంది కమిటీ సభ్యులు. పోలింగ్ తేదీ: జూలై 10 (ఎన్నికలు జరిగిన రోజే మధ్యాహ్నం ఫలితాల ప్రకటన). నామినేషన్ ప్రక్రియ:అభ్యర్థుల నుంచి నామినేషన్లను జూలై 2, 3, మరియు 4 తేదీలలో స్వీకరిస్తారు. అనంతరం జూలై 5న నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ఉంటుంది. జూలై 6న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియడంతో పాటు, అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను కేటాయిస్తారు. సహకార సంఘం సభ్యులందరూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఎన్నికల అధికారి నామభాస్కర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనత్సాకర్ సంఘం మేనేజర్ పులిజాల శ్రీనివాసులు చెరుపల్లి బాలరాజు , మునిని అంజన్ మునిని అంజిబాబు,చిలువేరు వీరేష్, వినయ్ గాజుల, వనం శ్రీనివాసులు , కుకూడాల సత్యనారాయణ లు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ సహకార వారోత్సవాలు

మర్రిగూడ నీలగిరి వార్త జూన్ 29:

మండల పరిధిలోని శివన్నగూడ గ్రామంలో అంతర్జాతీయ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో "సహకారసే సమృద్ధి" (సహకారం ద్వారా శ్రేయస్సు) అనే నినాదంతో ఈ వేడుకలను అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు. సహకార రంగం ప్రాముఖ్యతను, రైతులు మరియు ప్రజల శ్రేయస్సులో దాని పాత్రను ఈ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా సహకార సంఘం ఆవరణలో చైర్మన్ బాలం నర్సింహా ముఖ్య అతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మరియు చైర్మన్ అధ్యక్షతనతో సంఘం అభివృద్ధి కొరకు యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్ ను రద్దు చేయాలని పాలకవర్గ సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రంగినేని యాదగిరి రావు కార్యదర్శి బండి మధు గౌడ్, డైరెక్టర్ లు పొగాకు నరసింహ, మాతంగి నరసింహ రాములు, తోటకూరి ఎల్లయ్య, రమావత్ సూర్య, దామెర సత్తమ్మ ఉత్తరయ్య సిబ్బంది సిరగొని వెంకటేష్ రొమ్ముల కిరణ్ కుమార్ కిరణ్, రాజశేఖర్ రెడ్డి మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అక్రమ లేఅవుట్లు, చెరువుల నీటి దుర్వినియోగంపై కలెక్టర్‌కు బొల్లా బ్రహ్మనాయుడు ఫిర్యాదు

## వినుకొండలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అనుమతులు లేని వెంచర్లపై విచారణ కోరిన మాజీ ఎమ్మెల్యే

## చెరువుల నీటిని విడుదల చేసి చేపల వేట, ఎంపీ నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

నరసరావుపేట, జూన్ 29 శ్రీలగిరి వార్త

వినుకొండ నియోజకవర్గంలో అక్రమ లేఅవుట్లు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, చెరువుల నీటిని అక్రమంగా విడుదల చేసి చేపల వేట చేపట్టడం వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యుడు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం సమర్పించారు. వినుకొండ మున్సిపాలిటీతో పాటు పరిసర గ్రామాల్లో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు సంబంధిత శాఖల అనుమతులు, భూ మార్పిడి, లేఅవుట్ అనుమతులు లేకుండానే అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లను విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తిమ్మాయిపాలెం, వినుకొండ, బ్రాహ్మణపల్లి గ్రామాలతో పాటు హనుమాన్ నగర్ ప్రాంతాలదేకంచెర్ల, ముక్కెళ్లపాడు, కొండ్రముట్ల, ఈపూరు, కొచ్చర్ల, నడిగడ్డ, కొప్పుకొండ, అగ్నిగుండాల గ్రామాల్లో సహకార సంఘాల పరిధిలోని చెరువుల నీటిని పూర్తిగా బయటకు వదిలి చేపల వేట చేపడుతున్నారని, దీని వల్ల తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను చేపల చెరువులుగా మార్చి వినియోగిస్తున్నారనే ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని కోరిన బొల్లా బ్రహ్మనాయుడు, రెవెన్యూ, మత్స్యశాఖ, సహకార శాఖల అధికారులతో సంయుక్తంగా దర్యాప్తు చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.

# కొండభీమనపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలి

## సీడీపీఓ కు కాలనీవాసుల వినతి

దేవరకొండ నీలగిరి వార్త

కొండభీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో నూతన అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ, సోమవారం స్థానిక కాలనీవాసులు సంబంధిత సీడీపీఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, కాలనీలో వందలాది కుటుంబాలు నివసిస్తున్నాయని, అయితే ఇక్కడ అంగన్వాడీ కేంద్రం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాలింతలు మరియు చిన్నపిల్లలు అంగన్వాడీ సేవలు పొందాలంటే దాదాపు మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని వారు తెలిపారు.

ప్రధాన డిమాండ్లు:

అంగన్వాడీ కేంద్రం: కాలనీవాసుల సౌకర్యార్థం వెంటనే ఒక నూతన అంగన్వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలి. పౌష్టికాహారం విద్య: పిల్లలకు నాణ్యమైన ప్రీస్కూల్ విద్యను అందించడంతో పాటు, గర్భిణీలు మరియు బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూడాలి. ఆశా వర్కర్ నియామకం: కాలనీలో ఆరోగ్య సేవలు మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా ఒక ఆశా వర్కర్ ను కేటాయించాలని కోరారు. దూరభారం కారణంగా చిన్నారులు, మహిళలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, అధికారులు మానవీయ కోణంలో స్పందించి తక్షణమే అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



# పేద విద్యార్థికి అండగా ఈఎల్వీ భాస్కర్ ఫౌండేషన్

## మెడికల్ విద్యార్థికి రూ.50 వేల ఆర్థిక సహాయం

## పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలి: ఫౌండేషన్ ఫౌండర్ ఈఎల్వీ భాస్కర్

## ఫౌండేషన్ సేవల పట్ల ప్రశంసలు

మర్రిగూడ ,నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్29


విద్యే సమాజ అభివృద్ధికి పునాది అనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఈఎల్వీ భాస్కర్ ఫౌండేషన్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. ఆసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ తొలి సంవత్సరం చదువుతున్న మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన డెంకాని ఈశ్వర్ సాయి ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు కొనసాగించలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు.?ఈ విషయం తెలుసుకున్న ఈఎల్వీ భాస్కర్ వెంటనే స్పందించి, విద్యార్థికి అండగా నిలిచారు. ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ చేతుల మీదుగా రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయం విద్యార్థి విద్యాభ్యాసం నిరాటంకంగా కొనసాగేందుకు, హాస్టల్, పుస్తకాలు తదితర విద్యా అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు.?ఈ సందర్భంగా ఈఎల్వీ భాస్కర్ మాట్లాడుతూ, "ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకి కాకూడదు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేసే స్థాయికి చేరుకోవాలన్నదే మా ఫౌండేషన్ లక్ష్యం. విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ మా వంతు సహాయం అందిస్తూనే ఉంటాం" అని పేర్కొన్నారు.?ఆర్థిక సహాయం అందుకున్న విద్యార్థి డెంకాని ఈశ్వర్ సాయి, ఆయన కుటుంబ సభ్యులు ఈఎల్వీ భాస్కర్ ఫౌండేషన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పలువురు అభినందించారు.



# గాజులరామారం సర్కిల్ మరియు మహాదేవపురం లోని పలు సమస్యలపై వినతి పత్రం

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ కి గాజులరామారం సర్కిల్ మరియు మహాదేవపురం సర్కిల్లో పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా చింతలచెరువు లో చెత్త పేరుకుపోవడం పై సత్వరమే ఆ యొక్క చెత్తను తొలగించాల్సిందిగా జోన్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు వెంటనే స్పందించి సత్వరమే అది తొలగిస్తామని తెలియజేయడం జరిగింది అదేవిధంగా పలు కాలనీలో బస్తీల్లో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని వారికి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 125 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి గారు సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు అడ్వకేట్ కమలాకర్ పిఎసిఎస్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ చిన్న చౌదరి చంద్ర గౌడ్ చెట్ల వెంకటేష్ దాసారం లక్ష్మణ్ చందు ముదిరాజ్ మూసా ఖాన్ తారా సింగ్ భాస్కర్ జునైద్ అఫ్సర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్.ఆర్. నాయక్ నగర్ లో మన్నె రాజు పర్యటన

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

సాయిబాబా నగర్ డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నగర్ జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో సీసీ రోడ్లు మరియు ఇతర సమస్యలను పరిశీలించిన మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు పరిశీలించారు. అక్కడి నివాసితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్‌ను పూర్తిగా పరిశీలించిన మన్నె రాజు సీసీ రోడ్ల నిర్మాణం మరియు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, జనప్రియ అపార్ట్‌మెంట్స్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, కమిటీ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు మరియు స్థానిక నివాసితులు తదితరులు పాల్గొన్నారు.



# చిట్టి గిద్ద గ్రామంలో 6 వార్డులో మిషన్ భగీరథ పైపులైను వేయించిన

## గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండలంలోని చిట్టి గిద్ద గ్రామంలో కొన్ని వార్డులలో నీటి సమస్య ఉండడంతో. గ్రామ సర్పంచ్ 6 వార్డులో నూతనంగా మిషన్ భగీరథ మంచినీటి సమస్యను తీర్చే విధంగా కొత్త పైప్ లైన్ వేయించడం జరిగింది ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ బిగించి కాలనీవాసులకు తాగునీటి సమస్యలు లేకుండా చేయడం జరిగిందని తెలిపారు ప్రతి కుటుంబం నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని గత పది సంవత్సరాలుగా ఈ కాలానిలో నీళ్లు రాక నల్ల కలెక్షన్ లేక చాలా ఇబ్బందులకు గురయ్యారని ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని మిషన్ భగీరథ నీటిని సరిపడా వాడుకోవాలని అదేవిధంగా గ్రామంలో నూతనంగా బోర్లు వేసే విధంగా ప్రయత్నం చేస్తానని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. మునుముందు చిట్టి గిద్ద గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా కష్టపడి పని చేయడానికి మా కార్యవర్గం ముందుంటుందని తెలిపారు.





# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)-2026 అమలు సమీక్షపై వీడియో కాన్ఫరెన్స్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు శేరిలింగంపల్లి ఈ ఆర్ వో/ జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో 052- శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సహాయ ఎన్నికల నమోదు అధికారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)-2026 అమలును సమీక్షించడమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశం. సర్ -2026 సమర్థవంతంగా నిర్వహించేందుకు ముఖ్య ఎన్నికల అధికారి జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాలను సమావేశంలో వివరంగా సమీక్షించారు. అనంతరం, సంబంధిత అధికారులందరూ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రివిజన్ ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణలో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించడంతో పాటు అన్ని కార్యకలాపాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.






# మేడ్చల్ మెట్రో రైలు ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు





## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు చిత్రీకరిస్తున్నారు..

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ విప్ కే.పీ. వివేకానంద మీడియా సమావేశం

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

మేడ్చల్ మెట్రో రైలు సాధన సమితి ప్రతినిధులతో కలిసి కొంపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ విప్ కే.పీ. వివేకానంద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా మేడ్చల్ మెట్రో రైలు ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు చిత్రీకరించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని ఆరోపించారు. ఢిల్లీలో కేంద్ర నాయకులతో సఖ్యతగా వ్యవహరిస్తూనే, రాష్ట్రానికి వచ్చాక భిన్నంగా మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయమని అన్నారు. ఎల్ అండ్ టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత దాని పురోగతి పూర్తిగా నిలిచిపోయిందని, అభివృద్ధి పనులు ముందుకు సాగకుండా కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టినట్లుగా వ్యవహరి స్తోందని విమర్శించారు. మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికైన రేవంత్ రెడ్డి, ఆ ప్రాంత ప్రజలకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు చేయకుండా కేవలం రాజకీయ ప్రచారానికే పరిమితమయ్యారని పేర్కొన్నారు. మేడ్చల్ మెట్రో రైలు సాధన సమితి చేపట్టే ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మెట్రో ప్రాజెక్టు అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి తీసుకొచ్చేలా కార్యాచరణ రూపొందిస్తామని ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద తెలిపారు.

# జిల్లాలో 43 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం జరిగింది









## జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, పూరించే విధానం, పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, విస్తృత ప్రచారం తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్యూమరేషన్ ఫారాలు ప్రతి ఇంటికి చేరే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిఎల్ఓ లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలపైన ఫోటోలు, సంతకం కచ్చితంగా ఉండేలా బిఎల్ఓ లకు సూచించాలన్నారు. సహాయ ఎన్నికల అధికారులు, సూపర్ వైజర్లు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలి ంచాలని ఆయన సూచించారు. ప్రతి ఇంటిని బిఎల్ఓలు సందర్శించి ఎన్యుమరేషన్ ఫారాలు అందించడం రుగుతుందని ప్రధాన ఎన్నికల అధికారికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. బిఎల్ ఓ లు తప్పనిసరిగా గుర్తింపు కార్డు, టోపీలు ధరించి ఎన్యుమరేషన్ ఫారాలుర పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 2 బిఎల్ఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రధాన ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. సహాయ ఎన్నికల అధికారులు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటికి ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలు 100 శాతం వెనక్కి వచ్చే విధంగా, ఈ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహిం చేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి స్వర్ణలత, రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలి, తహసిల్దార్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మభ్యపెట్టాలని యూరియా యాప్ పై మాజి ఎమ్మెల్యే బీ ఆర్ ఎస్ నాయకులు చేపట్టిన ధర్నా

## దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం యూరియా యాప్ తీసుకు వచ్చింది

### గంగాధర మండలంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల వెల్లడి

**చొప్పదండి ని.వ గంగాధర మండలం జూన్**

**నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్రంలో దళారీ వ్యవస్థను నివారించి, రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం యూరియా యాప్ ను తీసుకు వచ్చిందని, చొప్పదండి నియోజ కవర్గంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, రైతులను మభ్యపెట్టి తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని గంగా ధర మండలం కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ s లేదని, యూరియా స్టాక్ లేదని, రైతులు ఇబ్బంది పడుతు న్నారని చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తూ రైతులను మభ్యపె ట్టేందుకు ధర్నా చేపట్టారని దుయ్య బట్టారు. చొప్పదండి నియోజకవర్గంలో సరిపడా యూరియా ఉందని, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వస్తే వారికి యూరియా ఇప్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో 95% ఇండ్లలో స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారని, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు కూడా అప్డేటఅవుతున్నారని, యాప్ లో పేర్లనూ దొరకక ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. రైతు సంక్షే మమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనిచేస్తున్నారని తెలిపారు. రైతులకు ఏ కష్టం వచ్చినా స్పందించి సమస్యను పరిష్కరిస్తున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని కొనియాడారు. అకాల వర్షాలు కురిసిన సమయంలో కూడా అర్ధరాత్రి సమయంలో కూడా వరికుప్పల వద్దకు వచ్చి రైతులకు భరోసా కల్పించింది ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధిలో విశంకర్ శాశ్వత మాజీ ఎమ్మెల్యే అవుతాడని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంత్రి మహేందర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కొమ్మనబోయిన సువిన్ యాదవ్, గోగురి నాగభూషణం రెడ్డి, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పురుమల్ల మనోహర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బైరి సంపత్, రాచమల్ల భాస్కర్, మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, గుజ్జుల బాపురెడ్డి, గుడి ప్రవీణ్ రెడ్డి, మేర్గ కొండయ్య, నక్క అనిల్, మల్లయ్య ,అదిపల్లి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు, ఆసరా పెన్షన్ల కోసం సీపీఎం వినతి

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి మండల సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో మల్కాజిగిరి మున్సిపల్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న వృద్ధాప్య, వితంతు, వికలాంగుల ఆసరా పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని కోరారు.కొత్తగా పెన్షన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని సీపీఎం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. దీనిపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.
పేదల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని సీపీఎం నాయకులు కృపాసాగర్, మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



# చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ

**కాప్రా నీలగిరి వార్త**

కాప్రా గాంధీనగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్రభుత్వ యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి. సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంగన్వాడీ స్థాయి నుంచే చిన్నారులకు మెరుగైన విద్య, పౌష్టికాహారం, అవసరమైన సౌకర్యాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వాసవి, గాంధీనగర్ వెల్ఫేర్ అధ్యక్షులు ఎన్. మహేష్, యూత్ అసోసియేషన్ ప్రతినిధులు జి. బాలయ్య, తన్నీరు శ్రీహరి, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మక్తా మహబూబ్‌పేట్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం..

**మియాపూర్ నీలగిరి వార్త**

సోమవారం రోజు మక్తా ప్రభుత్వ పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను అందించారు.అనంతరం ప్రముఖ సంఘసేవకులు, మియాపూర్ గ్రామస్థులైన రాచమల్ల రవీగౌడ్ అంగన్వాడి టీచర్లు, వాలంటీర్లు, తల్లిదండ్రులకు తన స్వంత ఖర్చు లతోభోజనం ఏర్పాటు చేసి వారితో కలసి మధ్యాహ్న భోజన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అంగన్వాడి సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందిస్తూ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత భారతదేశం కోసం మనందరం కలిసి పనిచేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ వాస్తవ్యులు మన్నే సురేష్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ కార్మిక నాయకులు ముద్దంగుల తిరుపతి, తాండ్ర రామచందర్ గౌడ్, మన్నే నరేందర్ ముదిరాజ్, ముద్దంగుల గిరి, తాండ్ర మహిపాల్ గౌడ్, బాలాజీ దూశ్రీ లు పాల్గొన్నారు.



# చిట్టి గిద్ద గ్రామంలో నూతనంగా సిసి రోడ్లను ప్రారంభించిన చేవెళ్ల మాజీ శాసనసభ్యులు. కె ఎస్ రత్నం







గ్రామంలో ఉన్న సమస్యలను వెంటవెంటనే పూర్తి చేస్తాను. గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని చిట్టి గిద్ద గ్రామంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం సీసీ రోడ్ల పనులను ప్రారంభించడం జరిగింది . ఆయన మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కృషితో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామాలకు అధిక నిధులు ఇచ్చి సిసి రోడ్లను బిజెపి వాచి ఆధ్వర్యంలో అభివృద్ధి అయ్యేవిధంగా చర్యలు చేపడుతున్నామని ఆయన తెలియజేశారు బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కృషితో చిట్టి గిద్ద గ్రామానికి ఎన్ఆర్ ఈజీఎస్ ఎంపీ 15 లక్షల నిధులు గ్రామానికి ఇవ్వడం జరిగిందని తెలిపారు గ్రామంలో ఉన్న సమస్యలను మరిన్ని నిధులు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని మాజీ శాసనసభ్యులు కె ఎస్ రత్నం తెలిపారు చిట్టి గిద్ద గ్రామ సర్పంచ్ శ్రీధర్ రావు మాట్లాడుతూ. గ్రామంలో 6వ వార్డులో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి అభ్యర్థి మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం సహకారంతో 15 లక్షల రూపాయల నిధులు తీసుకువచ్చి సుమారు 360 మీటర్ల మేరకు సీసీ రోడ్డు పనులు నిర్మించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ అన్నారు గొల్ల మల్లేశం ఇంటి నుండి భాస్కర్ గౌడ్ ఇంటి వరకు ప్యాట మల్లేశం ఇంటి నుండి మహమ్మద్ పాషా ఇంటి వరకు ప్యాట శ్రీనివాస్ ఇంటి నుండి ప్యాట మానేయ ఇంటి వరకు సీసీ రోడ్డు పనులు వేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ ఉన్నారు. మిగతా పనులను ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి. మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం సహకారంతో పూర్తి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.. గ్రామ ఉపసర్పంచ్, ఏ అనసూయ రంగయ్య గౌడ్, గ్రామ వార్డు మెంబర్లు, బిజెపి నవాబుపేట్ మండల అధ్యక్షులు చంద్రకాంత్, ఐటీ సెల్ జాయింట్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బ్యాగరీ గాలయ్య, అర్జున్, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింలు, పద్మారావు, వికలాంగుల జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్, శేఖర్ రెడ్డి, గోపాల్, భీమ్ రెడ్డి, మణికంఠ రెడ్డి, శేఖర్, పాండు, దుర్గయ్య, లక్ష్మణ్, శివచందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 1న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

## ఎదలకు ఇంటి స్థలాలు  ఇంటి పట్టాలు వెంటనే ఇవ్వాలి..

## టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు

**శేర్లింగంపల్లి నీలగిరి వార్త**

రాష్ట్రంలో లక్షలాది మంది పేదలు సొంత ఇంటి స్థలం, ఇంటి పట్టా కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. భూమిలేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని రామకృష్ణ మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కి ఎన్నోసార్లు వినతి పత్రాలు అర్జీలు పెట్టుకున్న పేద ప్రజలు అధికంగా ఉన్నారు. వారికి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ చలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కార్యక్రమం నిర్వహిస్తుంది శేరిలింగంపల్లి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి

ఒకవైపు పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు స్థలం లేదని, మరోవైపు ప్రభుత్వ భూములు కార్పొరేట్ సంస్థలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్న తీరు తీవ్రంగా ఖండించదగినది. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం.ఇంటి స్థలాలు - ఇంటి పట్టాలు సాధించుకునేందుకు జులై 1న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని ఇల్లు లేని ప్రజలు, నిరుపేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి. ప్రజల హక్కుల కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం, ఇంటి పట్టా మంజూరు చేయాలని, ఖాళీ ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ



చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ప్రజా ఉద్యమాలు భూ పోరాటాలు చేపడతామని హెచ్చరిస్తున్నామని రామకృష్ణ తెలిపారు.

# మియాపూర్ లో దోనేపూడి రమాదేవి ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత గొడుగుల పంపిణీ





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

సోమ వారం రోజు మియాపూర్ డివిజన్ లో ఎస్ ఆర్ ఎస్టేట్స్ చుట్టుపక్కల కాలనీలలో వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లే పేద మహిళలకు చేయూత కోసం వర్షాకాలం సందర్భంగా గొడుగులు పంపిణీ చేశారు. మొదట శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ చేతులమీదుగా ఓపెన్ చేయించి, వారి ఆశీస్సులతో మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సహకారంతో పంపిణి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారం అందించిన శాంతి అమ్మ, రాజేశ్వరి అమ్మ, గాయత్రి , మంజుల,శ్రీమతి రాజేశ్వరి, శ్రీమతి రమ, మాధురి, శైలశ్రీ , శ్రీమతి రాజీ , శ్రీమతి రమా శాస్త్రి, శ్రీమతి ఉష, శ్రీమతి సుజాత, శ్రీమతి చుక్క రమ, శ్రీమతి ఈశ్వరి, శ్రీమతి పద్మశ్రీ, శ్రీమతి శిరీష ల కి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ కి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఈ సందర్భంగా 113 మందికి గొడుగులు పంపిణి చేసారు. ఇది మా ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 48 వ సేవాకార్యక్రమం. ఈ సందర్భం గా శ్రీమతి దోనేపూడి రమాదేవి మాట్లాడుతూ మా ప్రసాద్స్ ఫౌండేషన్ ద్వారా గత 20 సంవత్సరాల నుంచి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఇప్పటికి 18 మెగా ఉచిత వైద్య శిబిరాలు, 48 సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదరికి ఆరోగ్యం అనే ఆలోచనతో ముందుకు వచ్చారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ మెంబర్స్ రాకేష్ చౌదరి, శ్రీను చౌదరి, ప్రసాద్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొడుగులు తీసుకున్న పేద మహిళలు సంతోషాన్ని వ్యక్త పరిచారు.

# దేవాలయ హుండీలు, బైక్‌లను లక్ష్యంగా చేసుకున్న దొంగల ముఠా అరెస్టు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి దేవాలయం వద్ద ఉన్న హుండీలను తాళం వేసి ఇంటి వద్ద ఉన్న బైకులను టార్గెట్ చేసుకుని చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పట్టుకుని అరెస్ట్ చేశామని తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ తెలిపారు ఎస్సై రామకృష్ణ సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ తాళ్లపూడి మండలం గజ్జరం, రావూరుపాడు గ్రామాల్లోని దేవాలూల్లో హుండీలను పగులగొట్టి నగదును అపహరించిన ఘటనలపై ఫిర్యాదులు అందాయి. వీటితో పాటు పలు చోట్ల మోటార్ బైక్‌లు కూడా చోరీకి గురవ్వడంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని . ఈ క్రమంలో తనిఖీలు చేపట్టిన పోలీసులు ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు.అనపర్తి ప్రాంతానికి చెందిన ఐనవల్లి వినయ్ కుమార్, అంజి, బర్ల గౌతమ్ (ధర్మవరం), కట్టుంగ దామోదరం (మలకపల్లి), బట్టు సంతోష్ (పెద్దేవం) అనే ఐదుగురు యువకులు ముఠాగా ఏర్పడి ఈ చోరీలకు పాల్పడినట్లు ఎస్సై.రామకృష్ణ వెల్లడించారు. చెడు వ్యసనాలకు బానిసలైన వీరు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దేవాలయాలను, తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నిందితుల వద్ద నుంచి చోరీ చేసిన ఒక పల్సర్ బైక్, ఒక స్కూటీతో పాటు కొంత నగదును స్వాధీనం చేసుకుని, వారిని కోర్టులో హాజరుపరిచినట్లు పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, డీఎస్పీ దేవకుమార్ పర్యవేక్షణలో, సీఐ విజయబాబు సూచనలతో ఈ దొంగలను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.చోరీల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హెచ్చరించారు. ముఖ్యంగా పండుగలు,



శుభకార్యాల కోసం ఊరు వెళ్లేటప్పుడు ఇంటికి తాళం వేసి వెళ్తున్నట్లయితే, విలువైన వస్తువులను ఇంట్లో ఉంచవద్దని, ఇరుగుపొరుగు వారికి సమాచారం అందించాలని సూచించారు. దేవాలయ కమిటీలు హుండీలకు తగిన భద్రత కల్పించుకోవాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఆస్తుల రక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలను నియంత్రించడానికి, నేరస్థులను గుర్తించడానికి వీలవుతుందని ఎస్సై రామకృష్ణ ప్రజలకు సూచించారు.


# రాజన్న సిరిసిల్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శుభాకాంక్షలు తెలిపిన పోలీసు ఉన్నతాధికారులు రాజన్న సిరిసిల్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) డీఎస్పీగా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు రాష్ట్రవ్యాప్తంగా 36 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ సీవీ ఆనంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.వెయిటింగ్‌లో ఉన్న వెంకటేశ్వర్లును సిరిసిల్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా పోస్టింగ్ ఇవ్వగా, డీసీఆర్బీ ఫంక్షనల్ వర్టికల్స్ డీఎస్పీగా భాస్కర్‌ను నియమించారు.కాగా సిరిసిల్ల ఎస్బీ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్న వెంకటేశ్వర్లు జిల్లాలో గతంలో వివిధ హోదాల్లో పనిచేయడంతో స్థానిక ప్రజలకు సుపరిచితులు. వారి నియామకంతో జిల్లా పోలీసు శాఖలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి ఇంతకు ముందు చందుర్తి సిఐ చేసి ఇటీవలే ప్రమోషన్ రావడం మరియు సిరిసిల్ల ఎస్బీ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్న వెంకటేశ్వర్లు గారికి పోలీసు అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యం కోసం పట్టిసీమ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పోలవరం నియోజకవర్గం, పోలవరం మండలం పట్టిసీమ గ్రామంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ వీరభద్రస్వామి సమేత భద్రకాళి మాత ఆలయంలో ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యం కోసం సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, జ్యేష్ఠ పూర్ణిమ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం మరియు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై కూడా కీలక ప్రస్తావన వచ్చింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి,



సంక్షేమ పాలనను కొనసాగించాలని కోరుతూ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో పోలవరం మాజీ ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సుంకర కొండబాబు, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా వెంకటస్వామి, మండల కాపు సంఘం నాయకులు నామా ప్రకాశం, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ చామకూరి సత్యనారాయణ, ఐటీ విభాగం అధ్యక్షులు ఇంటి వీరరాజు, పోలవరం మాజీ జెడ్పీటీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్గా అరవింద్

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 29: నీలగిరి వార్త**

ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గా నాగుల అరవింద్ ను నియమించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గా అరవింద్ ను నియిస్తూ రాష్ట్ర కన్వీనర్ హేమ జిల్లోజు నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాము గౌడ్ కు, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు, జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కు, రాష్ట్ర కమిటీ సభ్యులకు ,రాష్ట్ర సోషల్ మీడియా సభ్యులకు అరవింద్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఓటర్ జాబితా సవరణకు ప్రజలు సహకరించాలి.

**జయశంకర్ భూపాలపల్లి జూన్ 29: నీలగిరి వార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్‌లో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మాజీ ఎంపీపీ బి.రాణిబాయి, సర్పంచ్ హసీనా బాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదవాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని అన్నారు. ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనతో ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ లు, ప్రజాప్రతినిధులు, వార్డ్ సభ్యులు మహమ్మద్ బిన్ అలీ, చీర్లవంచ చంద్రశేఖర్ గడ్డం స్వామి, నల్ల బుగ్గ సమ్మయ్య ,కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు



# మద్యం ధరలు, అసంపూర్తిగా వదిలేసిన డ్రైనేజీ పనులపై వినతి పత్రం అందజేసిన తోట

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలంలో మద్యం విక్రయాల్లో జరుగుతున్న నిబంధనల ఉల్లంఘనలు మరియు మండల పరిషత్ నిధుల వినియోగంలో చోటుచేసుకున్న నిర్లక్ష్యంపై స్థానిక అధికారులు తక్షణమే స్పందించాలని మాజీ ఉప సర్పంచ్ తోట రామకృష్ణ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం తాళ్లపూడి ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ లావణ్యకు వినతిపత్రం అందజేశారు. మండలంలో మద్యం దుకాణాల లైసెన్సు గడువు రెండేళ్లు ముగిసినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా బాటిళ్లపై అధిక ధరలను వసూలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనివల్ల సామాన్య వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, పెద్దేవం పంచాయతీ పరిధిలోని 5వ వార్డులో రూ. 8.50 లక్షల మండల పరిషత్ నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారని, అయితే కాంట్రాక్టర్లు కాలువ కోసం గోతులు తీసి పనులను అసంపూర్తిగా వదిలేయడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని వివరించారుఈ సమస్యలపై గతంలోనే పీజీఆర్ఎస్ పిజిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులను పూర్తి చేయించాలని మరియు మద్యం దుకాణాల్లో అధిక ధరల నియంత్రణకు




కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# దశబ్ధకాల డ్రైనేజీ సమస్యకు ఒక్క రోజులో చెక్..!

## కౌన్సిలర్ల విజ్ఞప్తితో 24 గంటల్లో తిప్పాపూర్ ఏరియా ఆస్పత్రి ఎదుట సమస్యకు పరిష్కారం.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం, స్పందన, సమన్వయం ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయో వేములవాడ మున్సిపల్ యంత్రాంగం మరోసారి నిరూపించింది. తిప్పాపూర్ ఏరియా ఆస్పత్రి ఎదుట దశాబ్దకాలంగా పేరుకుపోయిన డ్రైనేజీ సమస్యపై స్థానికులు చేసిన ఫిర్యాదుకు కేవలం 24 గంటల్లోనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టింది. వేములవాడ మున్సిపల్ పరిధిలోని విలీనమైన తిప్పాపూర్ ఏరియా ఆస్పత్రి ముందు డ్రైనేజీల్లో దశాబ్దకాలంగా చెత్త, మట్టి, వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. ఆస్పత్రికి వచ్చే రోగులు, వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని స్థానిక కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు.ఆదివారం స్వయంగా ఘటనాస్థలికి చేరుకున్న చైర్మన్ పరిస్థితిని పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించి జేసీబీ సహాయంతో దాదాపు పది సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్త, మట్టి, వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. మురుగునీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న అవరోధాలను తొలగించి డ్రైనేజీ వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకొచ్చారు,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని వెంటనే పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. తిప్పాపూర్ 7, 8వ వార్డుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని, స్థానిక కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్,మైలారం శ్రీనివాస్ లు ప్రజల మధ్య ఉంటూ సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకురావడం వల్ల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వబోమని స్పష్టం చేశారు. తాత్కాలిక చర్యలతో కాకుండా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. దశాబ్దకాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న తిప్పాపూర్ లోని డ్రైనేజీ సమస్య ఒక్కరోజులోనే తొలగిపోవడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు, ఆస్పత్రికి వచ్చే రోగులు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్న మున్సిపల్ యంత్రాంగం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ నాయకులు కాసారపు తిరుపతి,వార్డు





ప్రజలు తదితరులు ఉన్నారు.

# భట్రాజుల ఐక్యతను చాటి చెబుదాం





రాష్ట్రఅధ్యక్ష కార్యదర్శులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, ప్రతికంఠం పూర్ణచందర్ రాజు

ఘనంగా రాష్ట్ర నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

2027 ఫిబ్రవరిలో రాష్ట్ర మహాసభల నిర్వహణకు కార్యవర్గం తీర్మానం

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘ భవనంలో తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం (2026--2029) నూతన కార్యవర్గ తొలి సమావేశం ఘనంగా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి ఇటీవల ఎన్నికైన కేంద్ర కార్యవర్గ సభ్యులు సమావేశానికి హాజరై, సంఘ భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా హ్యాట్రిక్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరాజు విష్ణువర్ధన్ రాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని భట్రాజు కులస్తులు అన్ని రంగాల్లో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా చట్టసభలు, సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో భట్రాజు సమాజం తన ఐక్యతను చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో 2027 ఫిబ్రవరి నెలలో తెలంగాణ రాష్ట్ర భట్రాజు మహాసభలను ఘనంగా నిర్వహించాలని కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం గౌరవ అధ్యక్షుడు, ట్రస్ట్ చైర్మన్ కూరపాటి భూపతిరాజును మహాసభ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు మహిళా, యువజన తదితర అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నియమించిన తెలంగాణ భట్రాజు ఫెడరేషన్ చైర్మన్ చక్రహరి బాలరాజు సహకారంతో సంఘ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని తీర్మానించారు. దేవరాజు విష్ణువర్ధన్ రాజు మాట్లాడుతూ, అట్టడుగు స్థాయిలో ఉన్న పేద భట్రాజు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేయడంతో పాటు, ఫెడరేషన్‌కు కేటాయించే నిధులను సమర్థవంతంగా వినియోగించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ, త్వరలోనే రాష్ట్ర మహిళా, యువజన సంఘాల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ చక్రహరి విద్యాధర్ భట్ నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల బాధ్యులు కేశిపెద్ది నర్సింహా రాజు, చక్రాల రేవతి నంద్, కాసు విశ్వేశ్వర్ రాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర భట్రాజు సంఘం నూతన కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షుడు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, కోశాధికారి సరికొండ రామరాజు, సహ అధ్యక్షులు వ్యాసభట్టు వెంకట రమణ రాజు, అంబటి బాపిరాజు, చెన్నామాధవుని జీవన్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రంగరాజు, ఆర్. కే. యం. రాజు, కూరపాటి సుశీల, రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లేపల్లి సీతారామరాజు,సంయుక్త కార్యదర్శి బ్రహ్మాండభేరి గోపరాజు లతోపాటు, ఈ కార్యక్రమంలో మాజీ మహిళా అధ్యక్ష కార్యదర్శులు ప్రతికంఠం హేమలత, ప్రతికంఠం సావిత్రి,రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గంలోకి పలువురిని ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు సంఘం ప్రకటించింది.

## ఆరోగ్య సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి

### బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద.

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131వ డివిజన్ పరిధిలోని చింతల్, సుదర్శన్ రెడ్డి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో డయాగ్నస్టిక్ సెంటర్‌ను బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డయాగ్నస్టిక్ కేంద్రాలు ప్రజలకు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇలాంటి సేవా సంస్థలు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు మహమ్మద్ గౌసుద్దీన్ మరియు ఆసియా బేగం గార్లను అభినందిస్తూ, ఈ కేంద్రం ద్వారా పరిసర ప్రాంత ప్రజలకు ఉత్తమ వైద్య నిర్ధారణ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, దేవరకొండ శ్రీనివాస్, విశ్వకర్మ కాలనీ శ్రీనివాస్ రెడ్డి, కుంట సిద్ధి రాములు, నరేందర్ రెడ్డి, రాముడు యాదవ్, వెంకట్ రెడ్డి మరియు అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



## వ్యాపారాన్ని నిజాయితీ, నాణ్యత, వినియోగదారుల విశ్వాసాన్ని పునాదిగా చేసుకొని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలి

### బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎం.ఎన్. రెడ్డి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్పీఆర్ చికెన్ దుకాణాన్ని బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానికంగా కొత్త వ్యాపార సంస్థలు ఏర్పడటం వల్ల ప్రజలకు నాణ్యమైన సేవలు అందడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయని పేర్కొన్నారు. వ్యాపారాన్ని నిజాయితీ, నాణ్యత, వినియోగదారుల విశ్వాసాన్ని పునాదిగా చేసుకొని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. దుకాణ యాజమాన్యం ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికి, ప్రారంభోత్సవానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో యాజమాన్యం గడ్డం అరవింద్, సరిత, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంపత్ గౌడ్, డివిజన్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, ఎల్లాగౌడ్, రాముడు యాదవ్, బ్రజేష్, శ్యామ్, శ్రీనివాస్, స్థానిక కాలనీవాసులు మరియు యాజమాన్యం వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు యజమానులకు అందజేత

కరీంనగర్ రూరల్ మండలం జూన్ 29నీలగిరి వార్త

పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న రెండు సెల్‌ఫోన్లను పోలీసులు సీఈఐఆర్ (సిఈఐఆర్) టెక్నాలజీ సహాయంతో ట్రేస్ గ్రామానికి చెందిన ఎగుర్ల స్వామి తమ ఒప్పో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేయగా, పోలీసులు వాటిని మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి బాధితులకు సెల్‌ఫోన్లను అందజేశారు. ఫోన్ల ట్రేసింగ్‌లో కృషి చేసిన టెక్ టీమ్ కానిస్టేబుళ్లు చిట్యాల రాంసాయి, శైలజలను ఆయన అభినందించారు.






## దాతల సహకారంతో 1906 రోజులుగా అన్నార్తులకు పేదలకు అన్నదాన సేవా కార్యక్రమాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి






మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1906 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీగణపతి రాజన్న దినేశ్వర ఆలయాల వద్ద పేదలకు మరియు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా ఇట్టేడు శారదాబాయి వర్ధంతి సందర్భంగా వీరి కుమారుడు ఇట్టేడు కిరణ్ కుమార్, శివుడికి ప్రీతికరమైన సోమవారం రోజున పేదలకు అన్నదానం చేయాలని సంకల్పంతో జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు చిన్నారి గాదె నాగ హన్విక పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మ నాన్న గారైన గాదె సాయిహరీష్ సాయి లత శాశ్వత దాతలుగాలి డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ వాసం మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం సర్కిల్ మరియు మహాదేవపురం లోని పలు సమస్యలపై వినతి పత్రం

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ కి గాజులరామారం సర్కిల్ మరియు మహాదేవపురం సర్కిల్లో పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా చింతలచెరువు లో చెత్త పేరుకుపోవడం పై సత్వరమే ఆ యొక్క చెత్తను తొలగించాల్సిందిగా జోన్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు వెంటనే స్పందించి సత్వరమే అది తొలగిస్తామని తెలియజేయడం జరిగింది అదేవిధంగా పలు కాలనీలో బస్తీల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని వారికి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 125 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి గారు సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు అడ్వకేట్ కమలాకర్ పిఎసిఎస్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ చిన్న చౌదరి చంద్ర గౌడ్ చెట్ల వెంకటేష్ దాసారం లక్ష్మణ్ చందు ముదిరాజ్ మూసా ఖాన్ తారా సింగ్ భాస్కర్ జునైద్ అప్సర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్‌పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

### రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ శ్రీ బొంగునూరి కిషోర్ రెడ్డి

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బహదూర్‌పల్లి 294 డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రోటోకాల్ ఌ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ శ్రీ బొంగునూరి కిషోర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోని ఈ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, శ్రీ కిషోర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నూతన సీసీ రోడ్డును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా శ్రీ కిషోర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఏ కాలనీలో అయినా, ఎటువంటి సమస్య ఉన్నా సరే నేను ప్రజల మధ్యలో ఉండి ఆ పనులను పూర్తి చేయిస్తానన్నారు . గ్రీన్ హిల్స్ కాలనీ వాసుల చిరకాల కోరిక నేడు నెరవేరుతోంది. ఈ రోడ్డుతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోతాయి. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉంది" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ.ఆర్. సాదు యాదవ్, దొడ్డు రాహుల్, కాలనీ ప్రెసిడెంట్ అమర్ పటేల్ మరియు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ద్వారా పేద కుటుంబాలకు అండగా బి.ఆర్.ఎస్. పార్టీ

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.58 లక్షల విలువైన 172 సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేడు చింతల్‌లోని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో బి.ఆర్.ఎస్.నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు మొత్తం 172 సీఎంఆర్ఎఫ్ చెక్కులను, సుమారు రూ.58 లక్షల విలువైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్. నాయకులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప భరోసాగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి.ఆర్.ఎస్. పార్టీ మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గాజులరామారం సర్కిల్ మరియు మహాదేవపురం లోని పలు సమస్యలపై వినతి పత్రం

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ కి గాజులరామారం సర్కిల్ మరియు మహాదేవపురం సర్కిల్లో పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా చింతలచెరువు లో చెత్త పేరుకుపోవడం పై సత్వరమే ఆ యొక్క చెత్తను తొలగించాల్సిందిగా జోన్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు వెంటనే స్పందించి సత్వరమే అది తొలగిస్తామని తెలియజేయడం జరిగింది అదేవిధంగా పలు కాలనీలో బస్తీల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని వారికి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 125 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి గారు సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు అడ్వకేట్ కమలాకర్ పిఎసిఎస్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ చిన్న చౌదరి చంద్ర గౌడ్ చెట్ల వెంకటేష్ దాసారం లక్ష్మణ్ చందు ముదిరాజ్ మూసా ఖాన్ తారా సింగ్ భాస్కర్ జునైద్ అప్సర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా నిర్వహించి పలు పథకాల క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సర్కిల్ ల వారిగా కమీషనర్ కూలంకషంగా సమీక్షించి పనుల్లో జాప్యానికి తావు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, ప్రతి పనిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు ఆదేశించారు. అలాగే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముంపు నివారణ చర్యలు, ప్రధాన నాలాల పూడికతీత, అంతర్గత డ్రైనేజీల వ్యవస్థ నిర్వహణ, రహదారుల మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పనుల అమలులో సమన్వయంతో వ్యవహరిస్తూ నగరాభివృద్ధికి అధికారులు కృషి చేయాలని కమిషనర్ టి. వెంకన్న సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్ కుమార్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికుమార్, సంతోష్ బాబు, మహేందర్, సంజయ్, మాధవి, డీఈలు,ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ పర్యటనలో భాగంగా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తో.

### కిలా వరంగల్ మండల ప్రధాన కార్యదర్శి కర్నే వాసుదేవ్ సెల్ఫీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం బిజెపి జాతీయ అధ్యక్షుడు ముఖ్య కార్యకర్తలతో ఆర్ట్స్ సైన్స్ కాలేజీలో బిఎల్ఓ సమావేశం లో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా జాతీయ అధ్యక్షుడితో సెల్ఫీ ఫోటో దిగిన కిలా వరంగల్ మండల ప్రధాన కార్యదర్శి కర్నె వాసుదేవ్.



## 2028లో తెలంగాణ అధికారం ఖాయం.





### బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం వరంగల్ మహా నగరంలోని హనుమకొండ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన బిజెపి బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ పాల్గొన్నారు. బిజెపి బూత్ అధ్యక్షుల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలంగాణ ఈరోజు రాష్ట్రంగా ఉందంటే సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి అన్నారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే 2028లో తెలంగాణ లో బిజెపి అధికారం రావడం ఖాయమని ఆశాభాగం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటుకు ఎటువంటి లాభమేక్ష లేకుండా బిజెపి సహకరించిందని మేము ప్రతిపక్షంలో ఉంటే ప్రజల కోసం పోరాడుదాం మేము అధికారంలో ఉంటే ప్రజల కోసం పనిచేస్తామని ప్రతి ఇంటికి బిజెపిని తీసుకెళ్లడమే మీ ముందున్న ప్రధాన కర్తవ్యం అని అన్నారు. రాహుల్ గాంధీ పార్ట్ టైం పొలిటిషన్ అని బిజెపి ప్రతి కార్యకర్త ఫుల్ ఫుల్ టైం పొలిటిషన్ అని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు చూసామని వాళ్లు కేవలం కుటుంబం కోసమే పని చేశారని ప్రజల కోసం పని చేయలేదని అందుకే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారునీ. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు హామీలు ఇవ్వడం మర్చిపోవడం పరిపాటిగా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి ఏటీఎంలో మారిందని కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు బిజెపి శ్రేణులు చెప్పాలని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను బిజెపి కార్యకర్తలు అమలయేలా ఎండగట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందని కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవం ఇవ్వకపోగా ఆయనను అవమానించిందని కాంగ్రెస్ పీ వి ని అవమానిస్తే బిజెపి భారతరత్న ఇచ్చి గౌరవించిందని అన్నారు. కరోనా టైములో 80 కోట్ల మంది రక్షించిన ఘనత ప్రధానమంత్రి మోడీది ఉగ్రవాదులు చొరబడకుండా సర్జికల్ స్ట్రైక్ రూపంలో బిజెపి ప్రభుత్వం పని చేసిందని అన్నారు. దేశాన్ని సురక్షితంగా ఉంచడంలో బీజేపీ కృషి చేస్తుందని. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ తో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కమలం జెండా ఎగిరేయాలని 2028 లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల సెమీఫైనల్ లాంటివని అందుకోసం ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వికసిత్ వరంగల్ వికసిత్ తెలంగాణ మన నినాదమని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు రాష్ట్ర నేతలు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ గల విద్యార్థులను ఘనంగా సత్కరించిన ఆర్యవైశ్య మహాసభ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 29:**

జిల్లా ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన ఆర్యవైశ్య విద్యార్థులకు ఆదివారం రాత్రి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మంలోని మమతా కాలేజీ రోడ్డులో ఉన్న పసుమర్తి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.విద్యా కమిటీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి, ముఖ్య సమన్వయకర్త చారుగుండ్ల నరసింహమూర్తి, విశిష్ట ఫౌండేషన్ ప్రతినిధి గుర్రం సీత, స్టెమ్స్ పార్క్ జూనియర్ కాలేజ్ అధినేత కొండా శ్రీధర్, పసుమర్తి ఫంక్షన్ హాల్ అధినేత పసుమర్తి రామచంద్రరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయం కుటుంబానికే కాకుండా సమాజానికీ గర్వకారణమని పేర్కొన్నారు. కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని, విద్యార్థులు లక్ష్యసాధనలో నిరంతరం శ్రమించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు విద్యా కమిటీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.



కార్యక్రమ నిర్వహణలో ఉపాధ్యక్షులు వేమిశెట్టి మోహన్ దాస్, కార్యదర్శులు మందడపు శ్రీనివాసరావు, వెచ్చా రామకృష్ణ, దాచేపల్లి రామకృష్ణతో పాటు కమిటీ సభ్యులు విశేషంగా కృషి చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఆర్యవైశ్య నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సన్మానం పొందిన విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇలాంటి ప్రోత్సాహం మరింత ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగేందుకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు.

## వరంగల్ నూతన సి.పి గా ఎన్. శ్వేతా నియామకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



చారిత్రక వరంగల్ నూతన కమిషనర్‌గా ఎన్. శ్వేత నియమితులయ్యారు. ఇప్పటిదాకా ఇక్కడి రక్షణ పగ్గాలు చేపట్టిన సన్‌ప్రీత్ సింగ్ సైబరాబాద్ రవాణా విభాగానికి బదిలీ అయ్యారు. గతంలో సిద్దిపేట తొలి మహిళా సారథిగా విశేష సేవలు అందించిన రెండు వేల పన్నెండు సంవత్సరపు అధికారిణికి భద్రాద్రి నాలుగో ప్రాంత అదనపు బాధ్యతలు కట్టబెట్టారు. భాగ్యనగర ఉత్తర మండల శాంతిభద్రతల పర్యవేక్షణ నుంచి నేరుగా స్థానిక విధుల్లోకి రానున్న ఈమె రాకతో రక్షక భట వ్యవస్థలో సరికొత్త ఉత్సాహం వెల్లివిరియనుంది ప్రజలు, పోలీస్ సిబ్బంది ఆశిస్తున్నారు.

## భట్రాజు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా కూరపాటి కరుణాకర్ రాజు నియామకం

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**



భట్రాజు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా మేడ్చల్ జిల్లా పశ్చిమ శాఖ అధ్యక్షుడు కూరపాటి కరుణాకర్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు ఏకగ్రీవంగా ఆమోదించడంతో కూరపాటి కరుణాకర్ రాజును రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ప్రకటించారు. ఈ సందర్భంగా కూరపాటి కరుణాకర్ రాజు మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా భట్రాజు సంఘ అభ్యున్నతి కోసం తాను నిరంతరం సేవలందిస్తున్నానని, తన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొంటూ, భవిష్యత్తులో భట్రాజు కులస్తుల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు, సంఘ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఓటర్లు ఉన్న ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారం అందించాలి

### ప్రతి ఓటర్ పాస్ పోర్ట్ సైజ్ ఫొటో బీఎల్ఓలకు ఇవ్వాలి

### ఫారాలు నింపడంలో సహాయం చేసి.. సేకరించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష


**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్లు ఉన్న ప్రతి ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తో కలిసి జిల్లాలోని తహసీల్దార్ల తో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మండలాల వారీగా ఎస్ఐఆర్ కింద ఎన్ని ఎన్యూమరేషన్ ఫారాలు అందించారో ఆరా తీశారులి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..**

ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ఇప్పటిదాకా 70 శాతం పూర్తి అయిందని తెలిపారు. మిగతా పంపిణీ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటర్లు ఉన్న ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారం అందించాలని స్పష్టం చేశారు. బీ ఎల్ ఓ లు ఈ లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఓటర్ ఫారం నింపి దానితో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోను బీ ఎల్ ఓ లకు అందించాలని సూచించారు. ఫారాలు నింపడంలో సహాయం చేయాలని తెలిపారు. నింపిన ఫారాలు సరిచూసుకుని ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ అంతా పకడ్బందిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**అప్రమత్తంగా ఉండాలి**



వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలోని తహసీల్దార్లు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసి లోతట్టు ప్రాంతాలు జలమయం అయినా, రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న, పంటలు పాడైన, ఇండ్లు కూలిన, పశువులు చనిపోయిన, మనుషులు మృతిచెందిన ఆ వివరాలను తహసీల్దార్లు సేకరించి.. ఉన్నతాధికారులకు పంపాలని సూచించారు. చెరువులు, రిజర్వాయర్లు నిండి మత్తడి దూకే పరిస్థితుల్లో ప్రజలను అటు వైపు వెళ్లకుండా పోలీస్ వారితో సమన్వయం చేసుకుని బారికేడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న చోట ఆయా శాఖల అధికారులతో మరమ్మత్తు చేయించి.. రాకపోకలు సాఫీగా సాగేలా చూడాలని సూచించారు.

**త్వరితగతిన పరిష్కరించాలి**

భూ భారతి, సాదాబైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.రెవెన్యూ డివిజన్లు, మండలాల వారీగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, రెవెన్యూ రికార్డులలో నమోదైన వివరాలు, వారసత్వ హక్కుల నమోదు, సర్వే నంబర్ల వారీగా భూ వివరాల ధృవీకరణ తదితర అంశాలను నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

సాదా బైనామా దరఖాస్తులను జాప్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పత్రాలు, ఆధారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, తదితర అంశాలను పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. రెవెన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు.

ఈ సమీక్షలో వేములవాడ ఆర్డీఓ కె.ఎస్.బి. కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న.

### బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఈ రోజు సాయంకాలం బి.జె.పి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన నితిన్ నబీన్ కి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ఆలయ స్థల పురాణం వివరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు, కె. లక్షణ్, మార్తినేని ధర్మారావు, రావుపద్మ, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, డా॥ కాళీ ప్రసాద్, కొండేటి శ్రీధర్, గంటా రవికుమార్ అనేక మంది బి.జె.పి కార్యకర్తలు తదితరులున్నారు.





## సంఘటితంగా పనిచేసి నగరాభివృద్ధికి కృషి చేద్దాం.

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న.

### వర్షాకాల సన్నద్ధత, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులకు దిశానిర్దేశం.

### ప్రజావాణిలో 78 ఫిర్యాదులు స్వీకరణ.. సత్వర పరిష్కారానికి ఆదేశాలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సంఘటితంగా పనిచేస్తూ గ్రేటర్ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులకు సూచించారు.సోమవారం కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం వివిధ విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరం ఎక్కడా ముంపునకు గురికాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాలు తమకు కేటాయించినబాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. కార్పొరేషన్ సమర్థవంతమైన నిర్వహణకు ఆదాయ వనరులు అత్యంత కీలకమని పేర్కొన్న కమిషనర్, రెవెన్యూ వసూళ్లలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల సుస్థిర నిర్వహణకు పన్నుల వసూళ్లు ఆయువుపట్టులాంటివని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) తర్వాత రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరమైన గ్రేటర్ వరంగల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల సంపూర్ణ సహకారం అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగులకు విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, నగరాభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో సందర్శనలు చేస్తూ, శాఖల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించి పనితీరును పరిశీలిస్తామని తెలిపారు.గ్రేటర్ వరంగల్ను పరిశుభ్ర, ప్రణాళికాబద్ధ, ప్రజానుకూల నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. అంతకు ముందు కమిషనర్ చాంబర్లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ, నగరాభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పాత్రికేయుల సూచనలు, సలహాలను స్వీకరిస్తూ వారి సహకారంతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని అన్నారు.ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు -- విభాగాల వారీగా టౌన్ ప్లానింగ్ -- 29ఇంజనీరింగ్ -- 29రెవెన్యూ -- 10హెల్త్ శానిటేషన్ -- 5నీటి సరఫరా -- 5మొత్తం ఫిర్యాదులు: 78ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సీపీ రవీందర్ రాడేకర్, పన్నుల అధికారి రామకృష్ణ, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న.

### గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ టి. వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఈ రోజు ఉదయం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన కమీషనర్ టి. వెంకన్న సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మున్సిపల్ కమీషనర్ కి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ఈ నందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



శ్రీ రంగనాయక దేవాలయంలో.

## వైభవంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శ్రీ పరాభవ నామ సంవత్సర అధిక జ్యేష్ఠ బహుళ పౌర్ణమి సోమవారం రోజున ఉదయం 6-30 ని.లకు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును దేవాలయ చైర్మన్ గోషికొండ శకుంతల సుధాకర్, ధర్మకర్తలు నీలం అరుణ శ్రీనివాస్ పల్లకొండ రాజమణి రమేష్, పిట్టల కోటేశ్వర్, మేడుకుర్తి లోకేష్ దంపతుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యుల వేద మంత్రములతో పూజలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ పూర్వపు కో- కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు వసంత భక్తులు చిలుకూరి భరత్ రమ్యకృష్ణ, దేవర శ్రీనివాస్ సుజాత, సకినాల మహేష్ స్వాతి, నీలోజు శ్రీనివాస్ అరుణ, ఓని సదానందం రజిత, మాదగాని సురేందర్ సరోజన, నల్లగొండ సమ్మక్క, శ్రీరాముల పుష్పలీల, గోకికార్ మమత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొన్నారు.



## అర్హులైన జర్నలిస్టులు అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తాం.

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వెల్లడి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త


వరంగల్ తూర్పు లో పనిచేసే అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్రావు అన్నారు. సోమవారం హనుమకొండలోని ఆయన నివాసంలో కొండా మురళీధర్ రావును జర్నలిస్ట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు., ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను అర్హులైన జర్నలిస్టులందరికీ ఇవ్వాలని కొండా మురళీధర్ రావును జర్నలిస్ట్ ప్రతినిధులు కోరారు కాగా దానికి స్పందించిన ఆయన అర్హులైన వారందరికీ ఇస్తానని ప్రకటించారు ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని, సీనియార్టీ బేస్ మీద ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జర్నలిస్టులు పారదర్శకంగా పనిచేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు జర్నలిస్టులు తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో జర్నలిస్టుల సంఖ్య చాలా కనబడుతుంది కానీ ఆ మేరకు వార్తా కథనాలు కనబడడం లేదని ఆయన అన్నారు. ఇక నుంచైనా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేలా జర్నలిస్టులు కృషి చేయాలని కోరారు. త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ప్రతినిధులు కోరుకొప్పుల నరేందర్, జక్కు విజయ్, కందుల శ్రీధర్, జన్మ స్వామి, విజయన్, హరీష్, బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## జీడబ్ల్యూఎంసీ నూతన కమిషనర్గా టి. వెంకన్న బాధ్యతల స్వీకరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) నూతన కమిషనర్గా టి. వెంకన్న సోమవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



## మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన.

### మాజీ కార్పొరేటర్ పల్లం పద్మ రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సోమవారం 32 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పల్లం రవి వరంగల్ క్లబ్ ఈసీ మెంబర్ గా విజయం సాధించిన సందర్భంగా నవీన్ రాజ్ తో కలిసి మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి నీ మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా కొండ మురళి పల్లం రవి నీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## వరంగల్ రాంకీ లోని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ఇంటికి.

### ప్రముఖ సినీ నటుడు హీరో సుమన్ మర్యాదపూర్వకంగా విచ్చేసిన సందర్భంగా.

### హీరో సుమన్ ను శాలువాతోని సన్మానించిన గోపాల నవీన్ రాజ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాంకీ లోని గోపాల నవీన్ రాజ్ నివాసానికి మర్యాదపూర్వకంగా విచ్చేసిన హీరో సుమన్ శాలువాతో సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, నిర్మాత శ్యామల గణేష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారురాంకీ లోని గోపాల నవీన్ రాజ్ నివాసం విచ్చేసిన హీరో సుమన్ సన్మానించి శాలువాతో సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్ దంపతులు వారి కుటుంబ సభ్యులు గోపాల నవీన్ రాజ్ తో చర్చించిన హీరో సుమన్



## భవనాల తొలగింపై సమీక్ష జరిపిన పోలీస్ కమిషనర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త




వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో నూతన కమిషనరేట్ భవనం పరిసరాల్లోని పాత భవనాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సంబంధిత అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా ఈ పాత భావనాల్లో కొనసాగిస్తున్న వివిధ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరించాల్సి వస్తే సంబంధిత విభాగాలకు సంబందించిన కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే దానిపై పై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం క్షేత్ర చర్చించారు. ఈ సమీక్షా లో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీ సురేంద్ర, అంతయ్య, ఆర్.ఐ లు శ్రీధర్, సతీష్, స్పర్జన్ రాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 23వ వార్డు బద్ది పోచమ్మ వీధి అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన అక్షరాభ్యాస కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో

ముఖ్య అతిథిగా 23 వార్డు కౌన్సిలర్ బోనాల సాగరిక శివ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 23వ వార్డు బద్ది పోచమ్మ వీధి అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన మరియు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది 3 నుండి 5 సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని తెలిపారు అంగన్వాడి కేంద్రంలో పోషణ ఆహారం పదార్థాలు ఇవ్వబడును మరియు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు ప్రత్యేక పోషణ పదార్థాలతో కూడిన ఆహారం ఇవ్వబడును అని తెలిపారు మరియు 23 వ వార్డు కౌన్సిలర్ బోనాల సాగరిక శివ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని ప్రభుత్వం ఇస్తున్న పోషణ ఆహార పదార్థాలను పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలాంతలతో ఇవ్వబడునని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ తెలిపారు ఈ కార్యక్రమంలో వేములవాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని సౌందర్య మేడం 23వ వార్డు కౌన్సిలర్ బోనాల సాగరిక శివ తల్లులు బాలబాలికలు అంగన్వాడి టీచర్ మునెమ్మ అంగన్వాడీ హెల్పర్ మరియు ఇతర బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.





# ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన 101 దరఖాస్తులు స్వీకరణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 101 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, విద్యాశాఖ, రెవెన్యూ, పింఛన్లు, సంక్షేమ పథకాలు, గృహాలు, ఉపాధి, విద్యుత్, మున్సిపల్, వ్యవసాయం సదరం క్యాంపులు, తదితర శాఖలకు సంబంధించిన వినతులను ప్రజలు సమర్పించారు. ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వి.గిరి, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# నిర్దేశిత కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి




జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హ ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన ఫారాలను సేకరించాలని సూచించారు. ఫారాల పంపిణీని జూలై 1 నాటికి పూర్తి చేసి ప్రతిరోజూ పురోగతి నివేదికలు సమర్పించాలని తెలిపారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పేర్లు, ఇంటిపేర్లు, వివాహానంతరం మహిళల ఇంటిపేరు మార్పులు వంటి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ బూత్ స్థాయి అధికారుల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలను అందుబాటులో ఉంచాలని, బూత్ లెవల్ ఏజెంట్లతో తరచూ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో, ప్రతి వారం నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఓలతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు బీఎల్ఓ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎంఎస్ఎస్ వాలంటీర్లు, ఎంసీసీ క్యాడెట్లు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గిరిజన, సరిహద్దు ప్రాంతాల్లో స్థానిక భాష తెలిసిన హెల్పింగ్ హ్యాండ్స్‌ను నియమించాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ పూర్తయిన అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటికి ప్రక్రియ పూర్తయినట్లు స్టిక్కర్ అతికించాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో సూపర్వైజర్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి ఈఆర్ఓ, ఏఈఆర్ఓ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పనులను పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఎన్యూమరేషన్ ఫారంపై సంబంధిత ఓటరు సంతకం ఉండేలా బూత్ స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల నిర్వహణ సమయంలో ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా గుర్తింపు కార్డు ధరించాలని, కొత్తగా నియమితులైన బీఎల్ఓలకు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాలు, బీఎల్ఓ కిట్లు, ప్రచార సామగ్రి పంపిణీ పూర్తయిందని, ఇంటింటి సర్వే కొనసాగుతోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వి. గిరి, ఎల్లారెడ్డి ఆర్డీఓ, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శి పేరిట నకిలీ ధ్రువీకరణ పత్రాలను ఫోర్జరీ ద్వారా సృష్టించిన వ్యక్తుల పై కేసు నమోదు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల పరిధిలో గల నూకలమర్రి గ్రామపంచాయతీ పరిధిలో తాళ్ల పెల్లి రాములు అనే వ్యక్తికి ఒక పాత ఇంటితోపాటు అందాద 16 గుంటల స్థలం కలదు రాములు కు ఇద్దరు భార్యలు మొదటి భార్యకు ఇద్దరు కుమారులు మల్లేశం మరియు ప్రవీణ్. మొదటి భార్య మరణానంతరం రెండవ భార్య చంద్రవ్వ ను రెండవ వివాహం చేసుకున్నాడు చంద్రవ్వ కు ఇద్దరు పిల్లలు కలిగారు కూతురు లత, కొడుకు సాగర్. రాములు కొంతకాలం క్రితం మరణించారు, ప్రస్తుతం అట్టి స్థలాన్ని కుటుంబ సభ్యుల పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వారు డాక్యుమెంట్ రైటర్ ఆఫీసులో వాకప్ చేయగా ఇంటి స్థలం రాములు పేరు మీద పట్టా ఉంటే రిజిస్ట్రేషన్ చేయొచ్చు అని చెప్పగా వీరు పరిశీలించి చూడగా అట్టి ఇంటి స్థలం రాములు పేరు మీద లేదు. దాంతో మళ్లీ డాక్యుమెంట్ తయారు చేసే వాళ్ళని తెలుసుకోగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంటి నెంబర్తో స్థలం ఉన్నదని ధ్రువీకరణ పత్రం ఇస్తే చేస్తారు అని చెప్పగా రెండవ భార్య కొడుకు అయిన సాగర్ మరియు మొదటి భార్య పెద్దకొడుకు మల్లేశం భార్య అయిన లత మరియు చంద్రవ్వ కలిసి నూకలమర్రి గ్రామపంచాయతీ అప్పటి సెక్రటరీ అయిన రమ ను కలిసి విషయం చెప్పగా పంచాయతీ సెక్రటరీ గారు నేను అలా ఇవ్వడం కుదరదు కేవలం నో డ్యూ సర్టిఫికెట్ మాత్రమే ఇస్తానని చెప్పి నో డ్యూ సర్టిఫికెట్ జారీ చేసింది తర్వాత ఇట్టి సమస్యను వారికి తెలిసిన వ్యక్తి అయిన వట్టెములకు చెందిన విష్ణుకు తెలుపగా విష్ణు నాకు తెలిసిన తాళ్లపల్లి శేఖర్ నమిలిగుండుపల్లికి చెందిన వ్యక్తి ఉన్నాడు అతని సహాయంతో మనం రిజిస్ట్రేషన్ చేపించుకుందామని చెప్పి సాగర్, లత, చంద్రవ్వ లు వేములవాడలోని అభినయ్ డాక్యుమెంటు ఆఫీస్ లో డాక్యుమెంట్ తయారు చేపించి ఇంతకుముందే తయారు చేసుకున్న నకిలీ గ్రామపంచాయతీ సెక్రటరీ పేరుపై గల ధ్రువీకరణ పత్రాన్ని తీసుకువచ్చి 15-4-2026 రోజున మొదటగా సాగర్ పేరుపై 969 గజాల స్థలం గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేశారు తర్వాత వారం రోజుల తర్వాత మిగతా 968 గజాల స్థలాన్ని మళ్లీ అదే ధ్రువీకరణ పత్రాన్ని ఉపయోగించి 22-04-2026 రోజున లత పేరుపై రిజిస్ట్రేషన్ చేశారు. ఇట్టి విషయం అయి అప్పట్లో నూకలమర్రి గ్రామ పంచాయతీ సెక్రటరీ గా పని చేసిన రమ నిన్న పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా ఈరోజు నమ్మదగిన సమాచారం మేరకు ఐదుగురు వ్యక్తులను వేములవాడలోని భవాని నగర్ లో అభినవ్ డాక్యుమెంటు ఆఫీస్ వద్ద తాళ్లపల్లి సాగర్, లత, చంద్రవ్వ విష్ణు మరియు అభినవ్ లను అదుపులోకి అరెస్టు చేసి రిమాండ్కు తరలించనైనది అని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి కేసు దర్యాప్తు లో సహకరించి న వేములవాడ రూరల్ ఎస్ వెంకట్రాజం ను సిబ్బంది ని ఇన్స్పెక్టర్ అభినందించారు.



**అరెస్ట్ అయిన వ్యక్తుల వివరాలు**

1. తాళ్లపల్లి సాగర్
2. తాళ్లపల్లి లత
3. తాళ్లపల్లి చంద్రవ్వ
4. గుడిసె విష్ణు వర్ధన్
5. మంద అభినయ్

స్వాధీన పరుచుకున్న వస్తువులు

1.మొబైల్ ఫోన్స్

2.రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

## బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ వార్డు సభ్యులు మెరుపుల రవి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసిం హారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని ఆయన భరోసా కల్పించారు. వారి వెంటసర్పంచ్ శోభారాణి సుధాకర్ సింగిల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, కిషన్ రావు, సీనియర్ నాయకులు డప్పుల అశోక్, ఈర్లపల్లి రాజు, పెగ్గర్ల రమేష్ రావు, జనార్ధన్ మాదాసు ప్రసాద్, కొండ లక్ష్మణ్, ఎండీ సమీర్, ముద్ర కోలా వెంకటేశం, బత్తుల కమలాకర్, గసికంటి కిషన్ గొల్లెం రాజు మాదాసు స్వామి కుసుంబ ప్రసాద్, దుమ్మ ఆనంద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.







# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ జంకే శ్రీనివాస్ రెడ్డి తల్లి జంకే సుశీల ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, తిరుపతి, సుమన్, శ్రీనివాస్, రాము తదితరులు ఉన్నారు.





# శ్రీ భీమేశ్వరాలయ భక్తులకు ఇబ్బంది కలగకుండా పారదర్శక సేవలు: ఆలయ ఈఓ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంపై గత కొన్ని రోజులుగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలను ఆలయ అధికారులు తీవ్రంగా ఖండించారు. ఆలయంలో భక్తుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించిన ఈఓఈ ప్రచారంపై ఆలయ ఈఓ (కార్యనిర్వాహణాధికారి) శ్రీమతి రమాదేవి స్పందించి, ఈరోజు ఆలయాన్ని స్వయంగా సందర్శించారు. క్షేత్రస్థాయిలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను, దర్శన విధానాలను పరిశీలించారు. భక్తులతో ముఖాముఖి : టికెట్ కౌంటర్లు, కోడె స్తంభం సమర్పణ స్థలం, కొబ్బరికాయలు కొట్టే ప్రదేశాలలో భక్తులతో స్వయంగా మాట్లాడారు. దర్శనాలు ఎలా జరుగుతున్నాయి? ఎవరైనా అదనపు డబ్బులు అడుగుతున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. వీడియో రికార్డింగ్ : భక్తుల అభిప్రాయాలను, అక్కడి పరిస్థితులను పారదర్శకత కోసం వీడియో రికార్డ్ కూడా చేయించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు లేదా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. కొబ్బరికాయల వేలం (టెండర్) విధానంపై స్పష్టత ఆలయంలో కొబ్బరికాయలు కొట్టే స్థలం వద్ద జరుగుతున్న ప్రక్రియపై ఈఓ రమాదేవి పూర్తి స్పష్టతనిచ్చారు:"కొబ్బరికాయలు కొట్టే ప్రదేశాన్ని ఆలయ నిబంధనల ప్రకారం టెండర్ ద్వారా లైసెన్స్ పొందిన కాంట్రాక్టర్ (టెండర్ దారులు) నిర్వహిస్తున్నారు. అక్కడ ఉన్న ఐరన్ స్టాండ్లు చాలా పదునుగా (షార్ప్ గా) ఉంటాయి. భక్తులు స్వయంగా కొట్టేటప్పుడు గాయాలు కాకుండా ఉండేందుకే అక్కడ సిబ్బందిని నియమించడం జరిగింది. భక్తులు తమ ఇష్టపూర్వకంగా స్వయంగా కొబ్బరికాయ కొట్టుకోవచ్చు, లేదా సిబ్బంది సహాయం తీసుకోవచ్చు. సిబ్బంది కొబ్బరికాయ కొట్టినప్పుడు ఒక ముక్కను భక్తులకు ఇచ్చి, మరో ముక్కను తీసుకోవడం టెండర్ నిబంధనల ప్రకారమే జరుగుతుంది. దీనిపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు."సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయవద్దుతెలంగాణలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన, అత్యంత పవిత్రమైన ఈ దేవాలయంపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దని ఈఓ విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుల కొరకు ఆఫీసును సంప్రదించవచ్చు: ఆలయ నిర్వహణపై ఏవైనా అనుమానాలు లేదా ఫిర్యాదులు ఉంటే నేరుగా ఆలయ కార్యాలయానికి (ఆఫీస్) వచ్చి అధికారులను అడిగి తెలుసుకోవచ్చని,







రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. హిందూ ధర్మాన్ని, ఆలయ కీర్తిని కాపాడదాం: ప్రతి ఒక్క భారతీయుడు హిందూ ధర్మాన్ని రక్షించేలా, మన ఆలయాల కీర్తిప్రతిష్టలను మరింత పెంచేలా వ్యవహరించాలి. సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టేటప్పుడు బాధ్యతాయుతంగా ఉండాలని, ఆలయ ప్రతిష్టను కాపాడటం మన అందరి బాధ్యతని పేర్కొంటూ ఈఓ రమాదేవి భక్తులందరికీ నమస్కారపూర్వక విజ్ఞప్తి చేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ జంకే శ్రీనివాస్ రెడ్డి తల్లి జంకే సుశీల ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, తిరుపతి, సుమన్, శ్రీనివాస్, రాము తదితరులు ఉన్నారు.





# హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

## వ్యక్తిగత కక్షతో కారుతో ఢీకొట్టి కర్రతో దాడి చేసిన నిందితులు అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తేదీ. 27-06-2026 రాత్రి సుమారు 08:00 గంటల సమయంలో, ధర్మారావుపేట గ్రామానికి చెందిన గైని రమేష్ (తండ్రి: నడిపి సాయిలు) తన మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా, గుర్తు తెలియని కారు వెనుక నుండి ఢీకొట్టి, అనంతరం చెక్క కర్రతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా, గతంలో నమోదైన క్రిమినల్ కేసు కారణంగా ఏర్పడిన వ్యక్తిగత కక్షతో ధర్మారావుపేట గ్రామానికి చెందిన గాండ్ల లావణ్య మరియు ఆమె తమ్ముడు గాండ్ల సతీష్ ముందస్తు పథకం ప్రకారం గైని రమేష్‌ను హత్య చేయాలనే ఉద్దేశ్యంతో కారుతో అతని మోటార్ సైకిల్‌ను వెనుక నుంచి ఢీకొట్టి, అనంతరం చెక్క కర్రతో దాడి చేసినట్లు పోలీసులు గుర్తించారు.సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్, సాక్షుల వాంగ్మూలాలు మరియు ఇతర దర్యాప్తు ఆధారాల మేరకు నిందితులు గాండ్ల లావణ్య మరియు గాండ్ల సతీష్‌ను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఘటనలో ఉపయోగించిన మారుతి 800 కారు, చెక్క కర్ర, ఐఫోన్ మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. ఘటన స్థలం నుంచి ఇతర భౌతిక ఆధారాలను కూడా సీజ్ చేశారు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు సదాశివనగర్ ఎస్‌హెచ్‌ఓ పుష్పరాజ్ తెలిపారు.

**సదాశివనగర్ ఎస్‌హెచ్‌ఓ పుష్పరాజ్ మాట్లాడుతూ,**

వ్యక్తిగత కక్షలు, పగలు, ప్రతీకార భావంతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం తీవ్రమైన నేరమని అన్నారు. ఎలాంటి విభేదాలు ఉన్నా చట్టపరమైన మార్గాల్లోనే




పరిష్కరించుకోవాలని సూచించారు. హత్యాయత్నాలు, దాడులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కామారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అక్షరాలపై వ్యాపారం నిర్వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి. శివప్రసాద్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో విద్యాసంస్థలు విచ్చలవిడిగా అనుమతి లేకుండా కొనసాగుతున్నాయని విద్యాశాఖ అధికారులు డిఇఓ, జూనియర్ కళాశాల ఆర్ఐ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు కామారెడ్డిలో ప్రవేశించి విచ్చలవిడిగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని కేవలం నర్సరీ నుండి పదో తరగతి వరకు లక్షలాది రూపాయలు ఇష్టరీతిన యజమాన్యాలు వసూలు చేస్తున్నాయని డిఈఓ,కలెక్టర్ ఇప్పటికైనా గుర్తింపు లేని పాఠశాలల పైన అదే విధంగా కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని టై,బెల్టు, పాఠ్యపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, బ్యాగులు వంటి వాటిని కూడా కిరాణ షాప్ లాగా స్కూలులో అమ్మడం జరుగుతుందని కనీసం జీవో నెంబర్ పాటించకుండా విద్యను వ్యాపారంగా చూస్తున్నారని ఇప్పటికైనా కామారెడ్డి జిల్లాలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్ల పైన, గుర్తింపు లేని స్కూలు పైన కఠిన చర్యలు తీసుకొని గుర్తింపులను రద్దు చేయాలని పాఠశాలలను మూసివేయాలని అదేవిధంగా అక్షరాల పైన వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై పిడి యాక్ట్ కేసులు పెట్టాలని అదేవిధంగా స్కూళ్లకు కనీసం ఆట స్థలాలు లేకుండా పరిమిషన్ ఇవ్వడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి.శివప్రసాద్, కో కన్వీనర్ సంపత్ కుమార్, సన్నీ, సిద్ధార్థ్, రాజు, శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గంజాయి కేసు దర్యాప్తులో మరో ముందడుగు

## ఒడిశా రాష్ట్రంలో ఇద్దరు అంతర్రాష్ట్ర గంజాయి నిందితుల అరెస్ట్

## 12 కిలోల గంజాయి, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా దేవున్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసు దర్యాప్తులో కామారెడ్డి జిల్లా పోలీసులు మరో కీలక ముందడుగు వేశారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీసు బృందాలు ఒడిశా రాష్ట్రానికి వెళ్లి కేసులో పరారీలో ఉన్న ఇద్దరు అంతర్రాష్ట్ర గంజాయి నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు .నిందితులు రాజు రాజ్ కిషోర్ ప్రధాన్ (29), దీపక్ దీపక్ ప్రధాన్ (20) పోలీసుల విచారణలో నిందితులు ఒడిశా రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లో గంజాయిని సాగు చేసి తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు అంగీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కరీముల్లాకు సుమారు 387 కిలోల గంజాయిని సరఫరా చేసినట్లు, మిగిలిన 12 కిలోల గంజాయిని చెల్లింపు అనంతరం అందజేయాలని ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు.ప్రత్యేక పోలీసు బృందాలు నిందితుల వద్ద నుండి 12 కిలోల గంజాయి (సుమారు రూ.6 లక్షల విలువ), నేరానికి ఉపయోగించిన 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు .అరెస్టు అనంతరం నిందితులను ట్రాన్సిట్ వారెంట్‌పై కామారెడ్డికి తీసుకువచ్చి, చట్ట ప్రకారం కోర్టులో హాజరుపరిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ సాగు, రవాణా, విక్రయాలపై కామారెడ్డి జిల్లా పోలీసులు ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ రహిత కామారెడ్డి జిల్లా నిర్మాణమే పోలీసుల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# జర్నలిస్టుల ముందస్తు అరెస్ట్

## తీవ్రంగా ఖండించిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లోని ఐ అండ్ పి ఆర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు వెళుతున్న కామారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారిని అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెడ్డు సాయిలు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు బయలుదేరిన తమను, ఇళ్లల్లోనే అడ్డుకోవడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులను కాలరాస్తోందని ఆయన ఆరోపించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించాలి. “ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని అరెస్టులు చేసినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదు” అని తెడ్డు సాయిలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, ఆశన్న, బాలాజీ, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బి. ముకుంద రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

కామారెడ్డి జిల్లా మధ్యనిషేధ మరియు అబ్కారీ శాఖ అధికారిగా బి. ముకుంద రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మరియు జిల్లా ఎక్సైజ్ అధికారి గా విధులు నిర్వహించిన బి. హనుమంత రావు, పదోన్నతిపై మల్కాజిగిరి జిల్లాకు బదిలీ అయ్యారు. వారి స్థానంలో పదోన్నతి పొందిన బి.ముకుంద రెడ్డి నూతన జిల్లా మధ్యనిషేధ మరియు అబ్కారీ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు శాఖా పరమైన సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

